
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20

జగిత్యాల
బుధవారం | 2-8-2017

రెవెన్యూ రికార్డులు తప్పుల తడకగా మారాయి. భూముల సమాచారం అస్తవ్య స్తంగా ఉండటంతో ప్రభుత్వం రికార్డుల శుద్ధీకరణకు ఆదేశించింది. ఇందులో భాగంగా జిల్లాలో సవరణలు చేపట్టిన అధికారులకు ఎన్నో అవకతవకలు బయటపడుతున్నాయి. అక్రమ పట్టామార్పిడి, ఖాతా నెంబర్‌లో తేడాలు, సర్వే నెంబర్‌లో తేడాలు, విస్తీర్ణంలో తేడాలు, వెబ్‌ల్యాండ్ నమోదులో అవకతకవలు, ఇలా ఒక్కటేమిటి..రెవెన్యూ రికార్డులు పూర్తిగా గందరగోళంగా ఉన్నాయి. కొన్ని చోట్ల వందలాది ఎకరాల అసైన్డ్ భూమి ఆక్రమణకు గురైంది. మరికొన్ని చోట్ల ప్రభుత్వ భూములు కబ్జా చేసుకుని ఏకంగా పంటలు సాగు చేసుకుంటున్నట్లు తేలింది. జిల్లాలో ఇప్పటివరకు మూడున్నర లక్షల అవకతవకలు గుర్తించారు.

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల 9

తప్పుల తడక

- అస్తవ్యస్తంగా రెవెన్యూ రికార్డులు..
- జిల్లాలో 3.5 లక్షలకు పైగా సవరణల గుర్తింపు
- కొన్నిచోట్ల వెలుగుచూస్తున్న అక్రమాలు
- బిత్తరపోతున్న అధికారులు



గ్రామాల్లో పచ్చదనం నిండాలి...

- వాటర్ డే సందర్భంగా మొక్కలకు నీరు పోసిన ఉపాధి కూలీలు
- పరిశీలించిన కలెక్టర్
- మోటార్‌సైకిల్‌పై అటవీప్రాంతంలో పర్యటన



మొక్కలకు పోసేందుకు అటవీప్రాంతంలో కుంట నుంచి నీటిని తీసుకెళ్తున్న ఉపాధి కూలీలు

- సారంగాపూర్ 9


జగిత్యాల నుంచి షిర్డీ వరకు

ప్రత్యేక రైలు నడపాలి

- తిరుపతి రైలు జగిత్యాల వరకు పొడిగించాలి
- జగిత్యాల రైల్వేస్టేషన్‌లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి
- రైల్వే మంత్రికి విన్నవించిన నిజామాబాద్ ఎంపీ కవిత

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల 8

కొండగట్టులో సందడి



20



గ్యాస్‘బండ’..

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల 9

- వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతకు సర్కారు నిర్ణయం
- ప్రతి నెల రూ.4 పెంపు
- జిల్లాలో 2,59,623 మంది వినియోగదారులు
- ప్రజలపై నెలకు రూ.10.38 లక్షల భారం

స్వల్పంగా మారనున్న

ఖేలో ఇండియా పథకం

- షెడ్యూల్ ప్రకటించని కేంద్ర ప్రభుత్వం
- రెండు నెలల్లో క్రీడా పాఠశాల పూర్తి
- ఆంధ్రజ్యోతితో డీవైఎస్ఓ జి అశోక్‌కుమార్



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: కేంద్ర ప్రభు త్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిం చాలే సత్ సంకల్పంతో ప్రారంభించిన ఖేల్ ఇండియా క్రీడల్లో స్వల్ప మా ర్పులు జరుగనున్నాయని డీవైఎస్ఓ జి అశోక్‌కుమార్ అన్నారు. ఈ క్రీడలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇంత వరకు ప్రకటించ లేదు. నూతన క్రీడా పాఠశాల భవనం రెండు నెల ల్లో పూర్తి కానుం దంటూ ఆయన ఆంధ్రజ్యోతికిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి: ఖేల్ ఇండియా క్రీడల షెడ్యూల్ వచ్చిందా?

అశోక్‌కుమార్: ఖేల్ ఇండియా క్రీడలు ఈ సంవత్సరం ఇంత వరకు రాలేదు. ఈ క్రీడలు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి. కేంద్ర ప్రభుత్వమే షెడ్యూల్‌ను ప్రకటించాలి. ఈ నెల చివరి వారంలో క్రీడా షెడ్యూల్‌ను ప్రకటించవచ్చు. ఈ స్కీంలో ఈ సంవత్సరం కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: క్రీడా పాఠశాల నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుంది?

అశోక్‌కుమార్: ప్రాంతీయ క్రీడా పాఠశాల నూతన భవనం పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇండోర్ హాల్, స్విమ్మింగ్ పూల్ పూర్తయ్యాయి. అకాడమిక్ భవనం పనులు ప్రారంభం అయ్యాయి. రెజ్లింగ్, బాక్సింగ్, హాస్టల్ పనులు జరుగుతున్నాయి. అంతర్గత రహదారులు పూర్తయ్యాయి. మొత్తం మీద వచ్చే రెండు నెలల్లో క్రీడా పాఠశాలను అప్పగిస్తామని ఇంజనీర్లు తెలు పుతున్నారు.

ఆంధ్రజ్యోతి: అంబేద్కర్ స్టేడియంలోని యోగా, రెజ్లింగ్ హాల్ పనులు ఆగిపోయాయి కదా?

అశోక్‌కుమార్: స్టేడియంలోని రెజ్లింగ్, యోగా హాల్‌నిర్మాణం ఆగిపోయింది. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. పాత కాంట్రాక్టర్‌ను తొలగించి నూతన కాంట్రాక్టర్‌కు పనులు అప్పగిం చారు. 10 రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. వీలైనంత త్వరగా పనులు ముగించి హాల్‌ను క్రీడా శాఖ అప్పగించాలని తెలిపారు. హాల్ పూర్తయితే యోగా, రెజ్లింగ్, జూడో తదితర క్రీడల్లో శిక్షణనందించవచ్చు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో మిని స్టేడియాల పరిస్థితి ఏమిటి?

అశోక్‌కుమార్: గతంలో ఉమ్మడి జిల్లాలో నిర్మించ తలపెట్టిన అన్ని మిని స్టేడియాలు దాదాపు పూర్తయ్యాయి. కరీంనగర్ జిల్లాలో కొత్తగా చొప్పదడిలో మానకొండూర్ మండలం ఎల్ఎండీ కాలనీల్లో కొత్తగా మిని స్టేడియాల నిర్మాణానికి ప్రతి పాదనలు పంపాం. సాట్స్ ఎండీ నుంచి అనుమతి రాగానే ఈ స్టేడియాల నిర్మాణం ప్రారంభిస్తాం. ప్రత్యేకించి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ స్టేడియంలో అభివృద్ధి పనులను చేపడు తున్నాం. క్రీడా పాఠశాల విద్యార్థులు ఉంటున్న అకామిడేషన్‌ను కూడా అభివృద్ధి చేయనున్నాం.



పరిగెడితే... పతకాలే...

కరీంనగర్ స్పోర్ట్స్: అథ్లెటిక్స్‌లో ఈ విద్యార్థుల ప్రతిభకు తిరుగులే దు. కృషి.. పట్టుదలతో ఎంచు కున్న క్రీడలలో రాణిస్తున్నారు. అథ్లెటి క్స్‌లో సత్తాచాటాలన్న వారి మక్కువను ఏ ఆటంకాలు అడ్డుకోలేదు. ప్రతికూల పరిస్థితులలో, ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొని... జిల్లా క్రీడాశాఖ అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు శిక్షణలో ప్రత్యేక మెళకువలను సాధించి రాష్ట్ర జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటూ ప్రతిభ చాటుతూ పలువురి ప్రశంసలందుకుంటున్నారు జిల్లా కేంద్రానికి చెందిన ప్రాంతీ య క్రీడా పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్‌పై మక్కువ పెంచుకొని స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్నారు. వీరిలోని ప్రతిభను గుర్తించిన క్రీడా శాఖ అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు వీరికి ప్ర త్యేక శిక్షణను అందిస్తున్నారు. ఫలితంగా ఈ వి ద్యార్థులు వేగం, చు రుకుదనం, సమతాస్థితి, కండరబలం, కదలికల సమన్వయంతో కూ డుకొన్న నైపుణ్యవంతమైన శక్తి ప్రదర్శనలు చేస్తున్నారు. అథ్లెటిక్స్‌లోని 100 మీటర్లు, 800 మీటర్లు, లాంగ్‌రన్స్, హర్డిల్స్, హైజంప్, లాంగ్‌జంప్ లాంటి అంశాలలో ప్రత్యేకతను చాటుతూ మెరికలాంటి క్రీడాకారులుగా ఎదుగుతున్నారు. క్రీడా పాఠశాలకు చెందిన ఎస్ అయ్యప్ప, వై తమ్ము లునాయుడు, ఎల్ నాయుడు, బి సంగీత, ఎన్ మధు, ఈ శ్రీనివాస్, ఎన్ కాత్యాయినిలు ప్రతిభతో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు సా ధిస్తూ పలువురి మన్ననలను, ప్రశంసలను అందుకుంటున్నారు. అంతర్జాతీయ పోటీలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.



జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాను...

బి సంగీత, జాతీయ స్థాయి క్రీడాకారిణి

ఇంతవరకు ఐదు జాతీయ స్థా యి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటాను.గత సంవత్సరం రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ఒక బంగారు, రెండు క్యాంస్య పతకా లను సాధించా ను. అథ్లెటిక్స్‌లోని వివిధ మెళకువలు, పద్ధతులలో శిక్షణ పొందుతున్నా ను. ప్రతి రోజు ఉదయం,సాయంత్రం శిక్ష ణలో పాల్గొంటున్నాను. మున్ముం దు మరింత ప్రతి భ చాటేందుకు శిక్షణ పొందుతున్నాను.



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అథ్లెట్‌గా అవార్డు అందుకున్నాను...

ఎస్ అయ్యప్ప, జాతీయ క్రీడాకారుడు

అంబేద్కర్ స్టేడియంలో నిత్య శిక్ష ణలో పాల్గొంటున్నాను. అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాను. దేశం లోని వివిధ ప్రాంతాలలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలను, రెండు కాంస్య పతకాలను సా ధించాను. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జరిగిన ఖేలో ఇండి యా పోటీలో ఉత్తమ అథ్లెట్‌గా అవార్డు అందుకున్నాను.



అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి..

- ఎన్ మధు, జాతీయ క్రీడాకారిణి

రెండు సంవత్సరాలుగా అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతు న్నాను. 5 రాష్ట్ర స్థాయి, రెండు సబ్‌జూనియర్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని బంగా రు, కాంస్య పతకాలు సాధిం చాను. ప్రతి రోజు శిక్షణలో పాల్గొంటున్నాను. మున్ముందు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాల న్నదే నా లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను.



జాతీయ క్రీడాకారులను ప్రభుత్వం ఆదరించాలి..

ఈ శ్రీనివాస్, జాతీయ క్రీడాకారుడు

సబ్ జూనియర్స్, అండర్ 14 రాష్ట్ర, జాతీయ స్థాయి పాఠశా లల క్రీడల్లో పాల్గొన్నాను. దేశం లోని రాంచీ, కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకా లను సాధించాను. రాష్ట్ర స్థా యిలో జరిగిన అథ్లెటిక్స్‌లో అనేక పతకాలను సాధించి జిల్లా పేరు ను నిలిపాను. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటే క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదరించాలి.



అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర క్రీడా పతకాన్ని ఎగుర వేస్తా..

వై తమ్ములునాయుడు, జాతీయ క్రీడాకారుడు

5 సంవత్సరాలుగా అథ్లెటిక్స్ లో శిక్షణ పొందుతున్నాను. నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ శిక్షణతో జాతీయ క్రీడాకారుడిగా ఎదిగాను. దాదాపు నాలుగు జాతీ య స్థాయి, 5 రాష్ట్ర స్థాయి పోటీ ల్లో పాల్గొని పలు పతకాలు సా ధించాను. అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర క్రీడా పతకాన్ని ఎగుర వేసే లక్ష్యంగా ప్రతి రోజూ అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నాను.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారా మచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడు తుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు
4:30 గంటలకు సుప్రభాతం
5 గంటలకు పూజ కార్యక్రమాలు
6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన
7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శ నం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబ డును.
మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు
● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం



సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం
రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

ఉన్నత పాఠశాలలకు నేరుగా క్రీడా నిధులు అందించాలి

- ఎ హన్మంతు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు క్రీడా నిధులను నేరుగా ప్రభుత్వం అందించాలి. ప్రతి సంవత్సరం ఈ నిధులను గ్రంథాలయం, సైన్స్‌లాబ్ నిధులతో కలు పడం వల్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు క్రీడలకు సరిపడే అందించడం లేదు. దీంతో నిధులు లేక పాఠశాలల్లో సరైన క్రీడా పరికరాలను కొనుగోలు చేయలేకపోతున్నారు. ఫలితంగా విద్యార్థులు క్రీడా శిక్షణకు దూరం అవుతున్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయాలి. ఇందుకు అవసరమైన జీఓను ప్రభుత్వం విడుదల చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. గతంలో నిర్వహించినట్లు నెల నెల ప్రమోషన్లను ప్రవేశ పెట్టాలి. జిల్లాలోని వందకు పైగా ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులన్నింటిలో పీఈటీలను వెంటనే నియమించాలి. మైదానాలు లేని అన్ని ప్రైవేట్ పాఠశాలల గుర్తిం పును రద్దుచేయాలి. ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండేలాచర్యలు తీసుకోవాలి. అప్పుడే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోను మంచి శిక్షణను అందించవచ్చు. పాఠశాలల క్రీడా స మాఖ్య జిల్లా స్థాయి క్రీడల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలి.



ఉద్యోగి వాయిస్

గొర్రెల యూనిట్ల పంపిణీ వేగవంతం చేయాలి

● కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జిల్లాలో గొర్రెల యూనిట్ల పంపిణీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో పశు సంవర్థక శాఖ అధికారులతో గొర్రెల యూనిట్ల పంపిణీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు వారం, రోజువారీ ప్రగతిని సాధించాలన్నారు. ఇప్పటి వరకు 2268 యూనిట్లను జిల్లాలో గ్రౌండింగ్ చేశామని, మిగులు యూనిట్ల గ్రౌండింగ్‌ను వేగవంతం చేయాలన్నారు. గొర్రెల సేకరణకు ప్రదేశాలు ఎక్కువగా గుర్తించి సేకరించాలన్నారు. గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్‌ను ఈ-లాబ్‌లో 100 శాతం అప్‌లోడ్ వెంటనే చేయాలన్నారు. గ్రౌండింగ్ చేసిన గొర్రెల ఇన్సూరెన్స్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలన్నారు. గొర్రెల మేతకు చేపట్టిన కార్యాచరణపై దృష్టి పెట్టాలన్నారు. గొర్రెల అభివృద్ధి పథకంపై మంజూరు చేసిన యూనిట్లను ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, అమ్మితే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రౌండింగ్ చేసిన యూనిట్ల తనిఖీలను తహసీలార్లు, ఎంపీడీవోలు క్రమం తప్పకుండా చేయాలన్నారు. జిల్లాలో ఉన్న గొర్రెలు ఇతర రాష్ట్రాలవారికి అమ్మడం నిషేదించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి అశోక్ రాజు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

వంట కార్మికుల సంఘం సమావేశం

జగిత్యాల టౌన్ : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం జగిత్యాల జిల్లా కమిటీ సమావేశాన్ని మంగళవారం సంఘ భవనంలో నిర్వహించారు. వంట కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంగాధర్, లింబాద్రి, హేమలత, భూదేవి, గంగాధర్, లక్ష్మి, ఉమ పాల్గొన్నారు.

అనవసరంగా సిజేరియన్ చేస్తే ఆస్పత్రి సీజ్

● కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ప్రైవేట్ ఆస్పత్రుల్లో అవసరం లేకున్నా సీజేరియన్‌లు చేస్తే ఆస్పత్రులను సీజ్ చేస్తామని కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. మంగళవారం రాత్రి జగిత్యాలలోని ఆర్డీవో కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులతో ప్రసవాలపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సృష్టికి మూలమైన శిశువు ప్రసవం సాధారణంగా జరిగిపోవాల్సి ఉండగా, కొందరు వైద్యులు కక్కుర్తి పడి ఆపరేషన్లు చేస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. జగిత్యాల జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇలా సాగుతోందని, స్వయగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విషయాన్ని గమనించారన్నారు. సీజేరియన్‌ల వల్ల మహిళ ఆరోగ్యం దెబ్బ తింటుందని, తీవ్రమైన రక్త స్రావం వల్ల జీవితాంతం ఇబ్బందులు పడుతున్నారని, డబ్బులకు కక్కుర్తి పడి ఇలా చేయడం సరి కాదన్నారు. హైదరాబాద్ లోని పెద్ద పెద్ద కార్పొరేట్ ఆస్పత్రుల్లో కూడా ఫీజులు ఎక్కువగా ఉన్నప్పటికీ సాధారణ ప్రసవాలపై ప్రాముఖ్యత ఇస్తారని, ఇక్కడ ఎందుకు అది సాధ్యం కావడం లేదని అన్నారు. ఎవరైనా అవసరం లేకున్నా డబ్బుల కోసం సీజేరియన్‌లు చేస్తే ఆస్ప త్రులను సీజ్ చేయడంతో పాటు సర్టిఫికెట్లను కూ డా రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రసవాల కోసం వచ్చే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే మహి ళలను మోసం చేయవద్దని, ముహూర్తాలను ప్రోత్సాహించవద్దన్నారు. ఫలానా ముహూర్తాంలో ప్రసవం చెందితే గొప్పవారు అవుతారని మీరు హామీ ఇస్తారా, లేకుంటే మీ మీద డ్యామేజ్ షూట్ వేస్తామని హెచ్చరించారు. ప్రతి ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు ముద్దు అంటూ తెలుగులో బోర్డులు పెట్టాలని సూచించారు. ప్రతి 15 రోజులకోసారి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రసవాలపై సమీక్షిస్తామని, తమ పద్ధతులు మార్చుకోకపోతే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, డీఎం అండ్ హెచ్‌వో సుగంధిని, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ జైపాల్ రెడ్డి, వ్యాక్సినేషన్ అధికారి సమీయొద్దీన్, ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



హాజరైన వైద్యులు

ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట

విద్యుత్ కార్మికుల నిరసన

జగిత్యాల అర్బన్ : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట మంగళవారం విద్యుత్ కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనం తరం ఎస్ఈ శ్రావణ్ కుమార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ విద్యుత్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పలు మార్లు ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు వినతులు సమర్పించామని, ఇందుకోసం స్పందించిన సీఎం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అయితే గత నెల 29న ఆయా కార్మికులకు ధృవీకరణ పత్రాలు కూడా అందజేయడం జరిగిందన్నారు. సంతోషంతో నాలుగు రోజులుగా విధులు నిర్వర్తిస్తుంటే, కార్మికుల సంతోషాన్ని నీరుగార్చేందుకుగాను కేసులు దాఖలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తమ ప్రాణాల ను పణంగా పెట్టి చాలీచాలని వేతనాలతో ప్రజలకు వెలుగునిస్తుంటే, మాపైనే ఇంత కక్షసాధింపు చర్యలకు పాల్పడటం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం కూడా తమకు వ్యతి రేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఎస్ఈకి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఇందులో భాగంగానే మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివ రించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు రమేష్ బాబు, ఎన్.రాంజీ, బి.రాజవీరు, ఇతర కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కార్మికులు

● 327 యూనియన్ విద్యుత్ కార్మిక పక్షాన్నే నిలుస్తుంది....

ట్రాన్స్‌లో కాంట్రాక్ట్ కార్మికులకు వ్యతిరేకంగా కోర్టులో కేసులు వేసింది 327 యూనియన్ కాదని, ఈ యూనియన్ ఎప్పుడు కార్మికుల పక్షాన్నే నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 23 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడంలో 327 యూనియన్ పాత్ర కీలకమన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా కోర్టులో ఎలాంటి కేసులు వేయలేదని, ఎవరో కావాలని 327 యూనియన్‌పై బురద జల్లే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.

ఫీజు రీయంబర్‌మెంట్స్ విడుదల చేయాలని ధర్నా



విన‌తి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

జగిత్యాల టౌన్ : పెండింగ్‌లో ఉన్న 4 వేల కోట్ల ఫీజు రీయంబర్‌మెంట్స్ నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏబీవీపీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా రూరల్ భాగ్ కన్వీనర్ సంబరాజుల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రోజురోజుకు విద్యా వ్యవస్థ అంధకారంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20 వేల ఉపాధ్యాయుల పోస్టులు, 4 వేలకు పైగా జూనియర్ లెక్చరర్ పోస్టులు, 1500లకు పైగా డిగ్రీ లెక్చరర్ పోస్టులు నేటికి భర్తీ చేయకపోవడం బాధాకరమన్నారు. డీఎస్సీలో అక్రమాలు, అవకత వకలు జరిగాయని దీనికి పూర్తి కారణమైన టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ సాగర్, వినీత్, అరవింద్, రాజ్ సాగర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

5న సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన

జగిత్యాల అర్బన్ : 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-2017 నిర్వహణలో భాగంగా జిల్లా స్థాయిలో సైన్స్ ఉపాధ్యాయులకు ఒక రోజు ప్రాజెక్టులు, ప్రయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఈవో ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈనెల 5న జిల్లా కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9:30లకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి సైన్స్ బోధించే ఉపాధ్యాయులు హాజరు కావాలని సూచించారు. అలాగే మధ్యాహ్నం 2 గంటలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి ఒక సైన్స్ బోధించే ఉపాధ్యాయుడు హాజరు కావాలన్నారు. కావున సంబంధిత ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులను పంపాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్‌సీఎస్‌సీ జిల్లా కో ఆర్డినేటర్ ఎ.దామోదర్, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం.రాజశేఖర్, సైన్స్ ఆఫీసర్ బి.శీనివాస్ బాధ్యత వహిస్తారని డీఈవో తెలిపారు.

సమాంతర భూ సేకరణకు ఎంపీకి వినతి

మల్యాల : రహదారి విస్తరణను ఇరువైపులా సమాంతరంగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మల్యాల టీఆర్‌ఎస్ నాయకులు ఎంపీ వినోద్ కుమార్‌ను కోరారు. జాతీయ రహదారి నాలుగు వరుసల విస్తరణకుగాను కొండగట్టు నుంచి రాజారం వరకు ఒకే వైపు మూడు వంతుల సేకరణకు అధికారులు సర్వే చేశారని, దీంతో విలువైన భూములను కోల్పోవడమే కాకుండా, కొందరికీ ఆధారం లేకుండా పోతుందంటూ మల్యాలకు చెందిన టీఆర్‌ఎస్ నాయకులు ఎంపీ వినోద్‌కుమార్‌తో పేర్కొన్నారు. స్పందించిన ఎంపీ త్వరలోనే తాను అక్కడకు వచ్చి పరిశీలించి, జాతీయ రహదారుల అథారిటీ దృష్టికి తీసుకువెళ్తామని ఎంపీ పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి

ధర్మపురి

4 బుధవారం 2 ఆగస్టు 2017

ధర్మపురి, బుగ్గారం, పెగడపల్లి, గొల్లపల్లి, మల్యాల, కొడిమ్యాల, వెల్గటూర్

ఇస్రాజ్ పల్లె ఉప సర్పంచ్ పదవికి ఎన్నికలు నిర్వహించాలి

గొల్లపల్లి : ఇస్రాజ్ పల్లె గ్రామ ఉప సర్పంచ్ పదవి భర్తీ ప్రక్రియను వెంటనే చేపట్టాలని పలువురు వార్డు సభ్యులు, గ్రామస్థులు సంబంధిత ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం వారు గ్రామంలో మాట్లాడుతూ ఉప సర్పంచ్‌గా ఉన్న శ్రావణ్ కుమార్ ఆనారోగ్యంతో మృతి చెందగా ఏర్పడిన వార్డుకు ఎన్నికలు నిర్వహించిన అధికారులు ఉప సర్పంచ్ పదవికి ఎన్నికలు నిర్వహించకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉప సర్పంచ్ పదవికి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

రాజకీయాలతో పాటు కెరీర్ పై దృష్టి సారించాలి

● చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్

గొల్లపలి: నేడు యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసం ఎంతైనా ఉందని, అయితే అంతకంటే ముందు తమ కెరీర్ పై దృష్టి సారించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ యువతకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ధర్మపురి నియోజకరవర్గంలోని గొల్లపల్లి, పెగడపల్లి, ధర్మపురి, వెల్గటూర్, ధర్మారం, బుగ్గారం మండలాలకు చెందిన టీఆర్ఎస్‌వీ, టీఆర్ఎస్‌వై నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో టీఆర్ఎస్‌వీ జగిత్యాల జిల్లా కో-ఆర్డినేటర్ రామడుగు రాజేష్, రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, టీఆర్ఎస్‌వై మండల శాఖ అధ్యక్షుడు బోయపోతు గంగాధర్, నాయకులు అమరగొండ సత్యానారాయణ, రమణ, సునీల్, అజామ్, ప్రవీణ్ రావు, మహేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న చీఫ్ విప్ ఈశ్వర్

సమాజ సేవలు అందించాలి

ధర్మపురి:యువత, విద్యార్థులు సమాజ సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ అన్నారు. కరీంనగర్‌లో గల తన స్వగృహంలో ధర్మపురి నియోజకవర్గ పరిధిలో గల అన్ని మండలాలకు చెందిన టీఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల అధ్యక్షులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. రాబోవు పది రోజుల్లో ధర్మపురి నియోజకవర్గ కేంద్రలో జాబ్ మేళా ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువత కోసం ఉచితంగా పోలీస్ కాన్‌స్టేబుల్ శిక్షణ ఇప్పిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ రామడుగు రాజేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిరుపతి, నియోజకవర్గ పరిధిలో గల టీఆర్ఎస్‌వీ మండలాల అధ్యక్షులు కళ్లెం రాజరెడ్డి (ధర్మపురి), రామిల్ల సునీల్ (వెలగటూర్), గురిజల శ్రీనివాస్ (పెగడపల్లి), బండి సురేష్ (ధర్మారం), ఈర్ల రమణ (గొల్లపల్లి), బి. నవీన్‌కుమార్ (బుగ్గారం), యువజన విభాగం మండలాల అధ్యక్షులు అప్పాల వసంత్ (ధర్మపురి), అమరగొండ సత్యనారాయణ (వెలగటూర్), సంతోష్ (పెగడపల్లి), తిరుపతి (ధర్మారం), గంగాధర్ (గొల్లపల్లి), విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

కంకర రోడ్ తొలిగిస్తున్నారని తహసీల్దార్‌కు పిర్యాదు

కొడిమ్యాల: మండలంలోని కొండాపూర్ గ్రామంలో గతంలో వేసిన కంకర రోడ్‌ను గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తొలిగిస్తున్నాడని మంగళవారం కొండాపూర్, బొల్లోనిచెరువు గ్రామస్థులు, ముదిరాజు సంఘం అధ్యక్షుడు దండవేని తిరుపతి, సభ్యులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ విషయమై తహసీల్దార్ రవీందర్‌రావును వివరణ అడుగగా రెవెన్యూ పరిశీలకుడిని, గ్రామ వీఆర్వోను మోఖాపైకి పంపనున్నట్లు తెలిపారు. ఫిర్యాదును పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గొల్లపల్లి: మండల ఫీడర్ పరిధిలోని మల్లన్నపేట, లక్ష్మీపూర్, పెగడపల్లి, బతికేపల్లి సబ్-స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సంబంధించిన విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్ కో ఏఈ సత్యానారాయణ మంగళవారం తెలిపారు.

గడువు పొడగింపు

మల్యాల: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకునేందుకుగాను సబ్సిడీ రుణాలు పొందడానికి దరఖాస్తుల గడువును పొడగించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ మూర్తి తెలిపారు. ఆగస్టు 15లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

కోటిలింగాలలో షెడ్లు ఏర్పాటు

వెల్గటూర్: చారిత్రక ప్రదేశం కోటిలింగాలలో స్త్రీలు బట్టలు మార్చుకునేందుకు వీలుగా షెడ్ల నిర్మాణం చేపట్టారు. గత పుష్కరాల సమయంలో స్త్రీలు బట్టలు మార్చుకునేందుకు షెడ్లు ఏర్పాటు చేశారు. కానీ అవి ఎల్లంపెల్లి బ్యాక్ వాటర్‌లో మునిగి చెడిపోయాయి. మంగళవారం చైర్మెన్ నారాయణ రావు ఆధ్వర్యంలో షెడ్ల నిర్మాణం చేపట్టారు.

సమాంతర భూ సేకరణకు వినతి

మల్యాల : జాతీయ రహదారి నాలుగు వరుసల విస్తరణకు కొండగట్టు నుంచి రాజారం వరకు ఒకే వైపు మూడు వంతుల సేకరణకు అధికారులు సర్వే చేశారని, దీంతో విలువైన భూములను కోల్పోతున్నామని మల్యాలకు చెందిన టీఆర్ఎస్ నాయకులు ఎంపీ వినోద్‌తో పేర్కొన్నారు. రహదారి విస్తరణను ఇరువైపులా సమాంతరంగా చేపట్టేందుకుగాను అవసరమైన చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని వారు ఎంపీని కోరారు. త్వరలోనే తాను అక్కడకు వచ్చి పరిశీలించి, జాతీయ రహదారుల అథారిటీ దృష్టికి తీసుకువెళ్తామని ఎం పీ పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు.

విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలి

సర్వశిక్షా అభియాన్ సెక్టోరియల్ అధికారి ఆనందం

పెగడపల్లి: తెలంగాణకు హరితహారంలో ప్రతి విద్యార్థి పాల్గొని మొక్కలు నాటి సంరక్షించాలని సర్వశిక్షా అభియాన్ సెక్టోరియల్ జిల్లా అధికారి ఆనందం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలను మంగళవారం ఆనందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చతుర్విద ప్రక్రియలు తప్పనిసరిగా రావాలని సూచించారు. ప్రిన్సిపాల్ సునీత, సీఆర్‌టీలు, ఎంఆర్‌సీ సిబ్బందిరాజమల్లు పాల్గొన్నారు.



గుల్లకోటలో మొక్కలు పంపిణీ చేస్తున్నఎస్సై



చెప్యాలలో నీరు పోస్తున్న అధికారులు

వెల్గటూర్‌లో..

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతలు చేపట్టాలని ఎస్సై వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమంలో మంగళవారం గుల్లకోట గ్రామంలో ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. వెల్గటూర్, గుల్లకోటలో గ్రామస్థులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సింహాచలం జగన్, ఎంపీటీసీ రాజమ్మ, వీపీవో రవి, నాయకులు చుంచు మల్లేశం, బూసారపు రమేష్, భూమయ్య, జంగిలి లచ్చయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, అంగన్‌వాడీలు భూలక్ష్మి, పుష్పలత పాల్గొన్నారు.

కొడిమ్యాలలో..

మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం మూడో విడత హరితహారంలో నాటిన మొక్కలకు గ్రామ నోడల్ అధికారులు, ఈజీఎస్ కూలీలు నీటిని పోసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ట్యాంకర్లతో నీటిని తీసుక వచ్చి మొక్కలకు పోస్తున్నారు. కొడిమ్యాల గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, కళాశాల, ఆదర్శ పాఠశాల, ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ ఆసుపత్రి, కోనాపూర్ వెళ్లేదారిలో నాటిన మొక్కలకు నీటిని పోశారు. తిర్మాలాపూర్, చెప్యాల, రామకిష్టాపూర్ తదితర గ్రామాల్లో నాటిన మొక్కలకు నీటిని పోసారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో రమేష్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వాటరింగ్ డే

గొల్లపల్లి: మండలంలో వాటరింగ్ డేను అధికారులు, సిబ్బంది మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు. హరితహారం మూడో విడతలో నాటిన మొక్కలకు నీరుపోశారు. ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో వాటరింగ్ డేను సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు కలిసి సమిష్టిగా ఉత్సాహంగా నిర్వహించారు. 48 వేల మొక్కలకు ఒకే రోజు నీరు పోసినట్లు ఎంపీడీవో నర్సయ్య, ఏపీవో అనిల్ కుమార్ తెలిపారు. కార్యక్రమాల్లో ఎంఈవో జమునా దేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మణేమ్మ, ఏపీఎం త్రివేణి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఏబీవీపీ ధర్నా

గొల్లపల్లి: కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 4వేల కోట స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎ దుట ధర్నా నిర్వహించారు. ఏబీవీపీ ధర్మపురి నియోజకవర్గ భాగ్ కన్వీనర్ ఆవారి చందు ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీగా వచ్చి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి నిరసన తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ గౌస్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆవుల ప్రవీణ్, సాయి, రవితేజ, ప్రణయ్, రాము, ఆసిఫ్, రజిత, లక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

ధర్మపురి:

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ నవీన్ కుమార్‌కు మంగళవారం కార్యకర్తలు వినతి పత్రం సమర్పించారు. ఏబీవీపీ కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వ హించారు. అనంతరం గేటు ఎదుట నిలబడి ప్రభుత్వ వ్యతిరేకని నాదాలు చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ ధర్మపురి బాగ్ కన్వీనర్ దివిటి శ్రీధర్, తోకల ఓదేలు, చందు, విజయకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో చేతి పంపుల ఏర్పాటు

పెగడపల్లి: నంచర్ల, నామాపూర్ గ్రామాల్లో మంగళవారం చేతి పంపులను ఏర్పాటు చేశారు. నంచర్ల గ్రామంలోని మూడో వార్డులో ఫాతిమా అడొరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బోరు వేసి చేతిపంపు బిగించారు. నామాపూర్ శ్మశాన వాటికలో బోరు బావి నిర్మాణ పనులను సర్పంచి బూత్కూరి లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో రెండు గ్రామాల కార్యదర్శి ఉమర్ షరీఫ్, నాయకులు సత్యం, బుర్ర రామాగౌడ్, కుంటాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్టీ బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ

ధర్మపురి: ధర్మపురి ప్రభుత్వ ఎస్టీ బాలుర హాస్టల్‌ను మండల తహసీల్దార్ నవీన్‌కుమార్ మంగళవారం ఆకిస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల పరిసరాలు, బాత్‌రూములు, కుళాయిలు, వంట గది, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించారు. ఆ సమయంలో వార్డెన్ శారద జిల్లా కేంద్రంలో జరిగే సమావేశానికి వెళ్లడం వల్ల కమాటీ సాయిల్‌ను ఆయన వివరాలు అడిగి తెలసుకున్నారు. హాస్టల్‌లో 85 మంది విద్యార్థులు ఉండగా వివిధ కారణాలతో 10 మంది విద్యార్థులు గైర్హాజర్‌అయ్యారని తెలిపారు.

దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం

ధర్మపురి: ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశంలో పలు అంశాల గురించి చర్చించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, అనుబంధ ఆలయాల్లో నిత్యం జరిగే అభిషేకం, విశేష తులసీ అర్చన, కుంకుమార్చన, హోమం, కళ్యాణం, తదితర పూజ కార్యక్రమాల్లో భక్తులు సాంప్రదాయ దుస్తులతో పాల్గొనాలని తీర్మాణించారు. సమావేశంలో దేవస్థానం ఈవో, సహాయ కమిషనర్ నాయిని సుప్రియ, ధర్మకర్తలు దోమకొండ తిరుపతి, ఇనుగంటి వేంకటేశ్వర్‌రావు, మురికి భాగ్యలక్ష్మి, శివనీతి రమ్య, మదు నటరాజ్, రాజకొండ నరేందర్, సాయిని శ్రీనివాస్, అక్కెనపల్లి సునీల్‌కుమార్, జోగిన్‌పెల్లి రమాదేవి, కోట బుచ్చిగంగాధర్, మామిడి లింగన్న, జెట్టి రాజన్న పాల్గొన్నారు.

కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

కొడిమ్యాల: మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళ వద్ద ఎలాంటి సంఘటనలు జరుగకుండ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై పబ్బ కిరణ్‌కుమార్ ప్రజలను కోరారు. మంగళవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 16 పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు బాధ్యులను సులువుగా పట్టుకోవటానికి ఉపయోగపడుతాయన్నారు.

స్వదేశీ వస్తువులు వాడాలి

ధర్మపురి: స్వదేశీ వస్తువులను ప్రజలు వాడాలని ఆర్ఎస్ఎస్ ధర్మపురి ఖండ కార్యవాహ్ రంగు లక్ష్మినరహరి పిలుపు నిచ్చారు. స్థానిక దేవాలయం ఎదుట స్వదేశీ జాగరణ్ మంచ్ కరపత్రాలను మంగళవారం ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో పాల సురే ష్, ఇంద్రాల శేఖర్, నలమాసు వైకుంఠం, పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, ఓరుగంటి చంద్రశేఖర్, బెజ్జారపు లవణ్‌కుమార్, జక్కు దేవేందర్, గిరిధర్, శ్రీనివాస్, గుండయ్య పాల్గొన్నారు.

నేరెళ్ల ఘటనపై అధికార పార్టీ విమర్శలు విడ్డూరం

మల్యాల : సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో జరిగిన సంఘటనపై అధికార పార్టీ ఎంపీ బాల్క సుమన్, మంత్రి శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ భానుప్రకాశ్ రావు, ఈద శంకర్ రెడ్డిలు తప్పే జరుగలేదన్నట్లుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని మల్యాల ఎంపీపీ శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ దళితుడైన సుమన్ థర్డ్ డిగ్రీ పై స్పందించకపోగా, కనీసం పరామర్శించకపోవడంతో పాటు పైగా విమర్శలు చేయడం శోచనీయమన్నారు. నేరెళ్ల ఘటనపై ఢిల్లీ నుంచి కాంగ్రెస్ నేత మీరా కుమారి వచ్చి పరామర్శించారని, అధికార పార్టీ నేతలు తమ తప్పిదం లేదనుకుంటే బాధితులను పరామర్శించి తప్పుందో, లేదో ప్రజలకు తెలుపాలన్నారు. నేరెళ్ల ఘటనపై మంత్రి కేటీఆర్ ఇంత వరకు స్పందించలేదని, ఆయనకు ఇక్కడి ప్రజలు అవసరం లేదని ఎంపీపీ ప్రశ్నించారు.

టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మృతి

వెల్గటూర్: సంకెనపెల్లి టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, నర్సింహ స్వామి ఆలయ కమిటీ సభ్యుడు పాదం హన్మంతు (45) బ్రెయిన్ ఎటాక్‌తో మృతి చెందాడు. హన్మంతు హఠాన్మరణంతో గ్రామంలో విషాదం అలుముకుంది.

బీసీల లొల్లి మహాధర్నా సభకు తరలిరావాలి

గొల్లపల్లి : బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్, కల్పించాలనే డిమాండ్‌తో ఢిల్లీలో బీసీల లొల్లి పేరిట చేపట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో పోస్టర్‌ను, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రమాదేవి, శారద, నిర్మల, సునీత, రజని, శైలజపాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

మెట్‌పల్లి	9985411297
మెట్‌పల్లి టౌన్	9908077733
ఇబ్రహీంపట్నం	9963596478
మల్లాపూర్	9949062917

ఆంధ్రజ్యోతి

4★

మెట్‌పల్లి

బుధవారం 2 ఆగస్టు 2017

మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

మెట్‌పల్లిలో ఏబీవీపీ ఆందోళన

మెట్‌పల్లి: మెట్‌పల్లిలో మంగళవారం ఏబీవీపీ నాయకులు ఆందోళన చేశారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కా ర్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఏబీవీపీ నాయకులు మాట్లాడారు. ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైనట్లు పేర్కొన్నారు. లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సకాలంలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. వెంటనే విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జగదీశ్, నాయకులు చింత అనిల్, బీమ్‌చారితో పాటు పలు వురు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

ఇబ్రహీంపట్నం: మడల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఈ నెల 2న కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నేమూరి లత, ఫౌండేషక్ కన్వీనర్ రాంప్రసాద్‌లు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం నిర్వహిస్తారని, సాధారణ వైద్య సేవల ను అందించనున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

జియో ట్యాగింగ్‌ను పూర్తి చేయాలి: ఏపీడీ

ఇబ్రహీంపట్నం: జియో ట్యాగింగ్‌ను ఎప్పడికప్పుడు పూర్తి చేయాలని ఉపాధి హామి ఏపీడీ సుందర వరదరాజన్ సూచించారు. మంగళవారం మండలంలోని బండలింగాపూర్ శివారులో గల గండిహనుమాన్ దేవాలయ ఆవరణలో ఇటీవల నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. మొక్కల పరిరక్షణపై ఉద్యోగులు దృష్టి సారించాలని సూచించారు. అనంతరం డబ్బ గ్రామంలో పలు మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవ సాయ శాఖ అధికారిణి దీపిక, ఏపీఓ సతీశ్, ఎఫ్ఏ రాజేశ్వర్‌తో పాటు నోడల్ అధికారిణి దివ్య, ఎఫ్ఏ ప్రభాకర్ పలువురు పాల్గొన్నారు.

మొక్కలకు ట్రీగార్డుల ఏర్పాటు

మెట్‌పల్లి టౌన్: పట్టణంలోని రెండో వార్డులో ఇటీవల హరిత హారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు మంగళవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు ట్రీగార్డులను ఏర్పాటు చేశారు. సుమారు 30 మొక్కలకు ట్రీగార్డులను ఉచితంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గజం లక్ష్మీ రవికాంత్, ట్రస్టు అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు పారిపెల్లి శ్రీనివాస్, రాంప్రసాద్, మారుతీ, భగత్ తేజ, అరుణ్, మహేందర్, ఆనంద్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

'గెస్ట్ ఫ్యాకల్టీ' కోసం దరఖాస్తుల ఆహ్వానం

మెట్‌పల్లి టౌన్: మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగాన్ని బోధించడానికై ఆసక్తి గల వారి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు కలిగి సంబంధిత సబ్జెక్టుల్లో నెట్, స్లెట్, పీహెచ్‌డీ వంటి అర్హతలున్న అభ్యర్థులకు తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 9 న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మొక్కలను పంపిణీ చేసిన సర్పంచ్

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ పొనకంటి వెంకటి మంగళవారం పలువురు మహిళా సంఘాల సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళా సంఘాల సభ్యులకు సుమారు 3 వేల మొక్కలను అందించారు. ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్య క్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సీఏ అప్సార బేగం, నాయ కులు వరప్రసాద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ల ఏర్పాటు కోసం స్థలాల పరిశీలన

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తి, బండలింగాపూర్ గ్రామాల్లో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేయడానికై స్థలాలను మంగళవారం అధికారులు పరిశీలించారు. విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్, డీఈ గంగారాం తదితరులు స్థలాలను పరిశీలించారు. త్వరలోనే ఇరు గ్రామాల్లో నూతన సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వారి వెంట మండల ఏఈ దివాకర్, డీఈ కన్‌సెక్షన్ సాంబారెడ్డి, సివిల్ ఈఈ శ్రీనివాస్, వీడీసీ నాయకులు కోటగిరి వెంకటస్వామి, సున్నం సత్యం తదితరులున్నారు.

ఉపాధి అవకాశాలను సద్వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- మెట్‌పల్లిలో ఐక్యూమైండ్స్ ఆధ్వర్యంలో 'మెగా జాబ్ మేళా'

మెట్‌పల్లి: ఉపాధి అవకాశాలను యువత ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం మెట్‌పల్లి పట్టణంలోని ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక మనోహర్ గార్డెన్స్‌లో 'మెగా ఓపెన్ జాబ్‌మేళా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల, మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి - హాజరయ్యారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడారు. మెట్‌పల్లి ప్రాంతంలో ఇలాంటి మెగా జాబ్‌మేళ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. యువతకు ఉపాధిని అందించడానికి అవకాశం కల్పించడానికి ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. అనంతరం ఐక్యూ మైండ్స్ నిర్వాహకులు ఎండీ యాసిన్ మాట్లా డుతూ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



జాబ్‌మేళాకు హాజరైన విద్యార్థులు

యువతకు శిక్షణ అందించడమే కాకుండా ఉపాధి అవకాశాలను సైతం అందించాలన్న లక్ష్యంతో నే 'మెగా ఓపెన్ జాబ్‌మేళా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ మూడు నెలలకోసారి జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యూమైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ బిస్మిల్లా - యాసిన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బాజోజి భాస్కర్, నాయకులు మారు సాయిరెడ్డి, మారంపల్లి శ్రీనివాస్, సింగిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఐక్యూ మైండ్స్ ఇన్‌స్ట్రక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా మెగా జాబ్ మేళా సందర్భంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, లిటిల్‌జీని, రత్నదీప్, డి మార్ట్ వంటి సంస్థకు చెందిన పలువురు ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారు 1200 మంది విద్యార్థులు జాబ్‌మేళాలో పాల్గొన్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

నిరుపేదలకు ఆర్థికసాయంతో చేయూత

మెట్‌పల్లి టౌన్: నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆర్థిక సహాయం ఎంతో చేయూతను అందించనుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. మెట్‌పల్లి పరిధిలోని పలు మండలాలకు చెందిన సుమారు 18 మందికి రూ. 51,000 చొప్పున మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాచమల్ల సురేశ్, టీఆర్ఎస్ నాయకులు మారు సాయిరెడ్డి, గురిజెల రాజారెడ్డి, భీమనాతి సత్యనారాయణ, వేముల ప్రభాకర్, జేడీ సుమన్, ఏలేటి సత్యంరెడ్డి, పెంట లింబాద్రి, సురేశ్ గౌడ్ పాల్గొన్నారు.

● అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని ఆత్మనగర్ పెద్ద తండాలో ఎస్టీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. రూ. 5 లక్షలు నిధులు మంజూరు కావడంతో పనులను ఆయన ప్రారంభించారు. అదే విధంగా ఆత్మకూర్ గ్రామంలో పెద్ద మ్మ గుడి ఆవరణలో యాదవులకు 50 యూనిట్ల గొర్రెలను



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

● పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

మల్లాపూర్: లబ్ధిదారులు వారికి మంజూరైన ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఆయన మంగళ వారం ఎక్సైజ్ శాఖ నుంచి పునరావాసం పొందిన లబ్ది దారుల దుకాణాలను ప్రారంభించారు. జ్యూస్ సెంటర్, కిరాణ దుకాణాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ముందుగా ముత్యంపేటలో వైకుంఠధామం పనులను ప్రారం భించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ తోట శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మల్లాపూర్: అభివృద్ధి పనులను సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు వేగవంతం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మంగళవారం మల్లాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ బద్దం విజయ నర్సారెడ్డి అధ్యక్షత న జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు వురు సభ్యులు ఆయా గ్రామాల్లో నెలకొన్న పలు సమ స్యలను సమావేశం దృష్టికి తీసుకవచ్చారు. ఐఎస్ఎల్ బిల్లులను సకాలంలో చెల్లించడం లేదని, దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ ప్రజా ప్రతినిధులు గంగాదర్, గంగారెడ్డి, మొరపు గంగారాజం, రాజారెడ్డిలు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో వివరించారు. ఇందుకు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు స్పందించి బిల్లుల చెల్లింపునకు సహకరిస్తానని పేర్కొన్నారు. అదే విధంగా మినీస్టేడియం స్థల సమస్యను పరిష్కరించాలని వివ రించగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయిస్తానన్నారు. ఇసుక రవాణాపై అధికారులు స్పందించకపోవడంతో ప్రభుత్వ పనులు మందకోడిగా సాగుతున్నాయని సర్పంచ్ గంగారెడ్డి పేర్కొన్నారు. కాగా మల్లాపూర్ మండల కేంద్రంలో గల ఒడ్డెర కాలనీకి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ సభ్యులు గంగారాజం కోరారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని, అన్యాక్రాంతం కాకుండా చూడాలని పలువురు సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకంలో యాదవులను ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని పలువురు కోరారు. కాగా ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడి చెరువుల అభివృద్ధి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామా లను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజాప్రతినిధులు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు ముత్తమ్మ, ఎంపీడీఓ స్వరూప, తహసీల్దార్ రాజేశ్వర్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీతో కలిసి ఆయా శాఖలకు చెందిన అధికారులు, సింగిల్ విండో చైర్మన్లు, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ సెషన్ కోర్టు న్యాయమూర్తికి సన్మానం

మెట్‌పల్లి: నల్గొండ జిల్లా మిర్యాలగూడ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజిష్ సింహరావును మంగళవారం మెట్‌పల్లి న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో క్రిమినల్ కేసులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సెషన్ కోర్టు న్యాయమూర్తి అజిష్ సింహారావు పలు అంశాలపై వివరించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే న్యాయ వృత్తిలో రాణించగలమన్నారు. కాగా మెట్‌పల్లికి వచ్చిన సెషన్ కోర్టు న్యాయమూర్తిని మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి న్యాయమూర్తి అజయ్‌కుమార్ జాదవ్, బార్ అసోసియేషన్ అద్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, ఏలేటి నరేందర్‌రెడ్డి, ఆనంద్ గౌడ్, కుమారం శ్రీనివాస్, పుప్పాల భానుమూర్తి, తొగిటి రాజశేఖర్, ఒజ్జెల శ్రీనివాస్, పసునూరి సుదర్శన్, సురక్ష, స్రవతి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠం

- ఏసీడీపీవో నర్సింగ రాణి



తల్లిపాల ప్రాముఖ్యతపై వివరిస్తున్న ఏసీడీపీఓ నర్సింగ రాణి

మెట్‌పల్లి టౌన్: చంటిపాపలకు ముర్రు పాలు ఎంతో శ్రేష్ఠమని ఏసీడీపీవో నర్సింగ రాణి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎనిమిదో వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో వార్డు కౌన్సిలర్ ద్యావతి అరుణ సమక్షంలో తల్లిపాల వారోత్సవాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీడీపీవో నర్సింగరాణి ముర్రు పాల ఆవశ్యకతపై వివరించారు. బిడ్డకు తల్లిపాలే శ్రేష మన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు విజయలక్ష్మీ, సుజాత, అన్నపూర్ణ, విజయలక్ష్మీ, అనురాధ, సంగీత పాల్గొన్నారు.

అందని సీసీ రోడ్ల బిల్లులు

● 5 నెలలు గడిచినా పట్టించుకోని అధికారులు

జగిత్యాల రూరల్: అప్పుసప్పు చేసి నిర్మించిన సీసీ రోడ్ల బిల్లులు పూర్తి స్థాయిలో చేతికి అందకపోవడంతో గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధిహామీ పథకం నిధులు 80 శాతం, ఎంపీ, ఎమ్మెల్యే నిధులు, 20 శాతం గ్రామ పంచాయతీల నిధులతో గ్రామాల్లో అవసరం ఉన్న చోట సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. మార్చి 31లోగా పలువురు ప్రజాప్రతినిధులు ఆగ మేఘాల మీద సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. జగిత్యాల మండలంలోని మోరపెల్లిలో రూ.10 లక్షలతో రెండు సీసీ రోడ్లు, తాటిపెల్లిలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, చల్‌గల్‌లో రూ.15 లక్షలు వెచ్చించి మూడు సీసీ రోడ్లు, హస్నాబాద్‌లో రూ.5 లక్షలతో ఒకటి, హన్మాజీపేటలో రూ.5 లక్షలతో ఒక సీసీ రోడ్డు, బాలపెల్లి రూ.5 లక్షలతో ఒకటి, పొరండ్లలో రూ.10 లక్షలతో రెండు సీసీ రోడ్లు, తిప్పన్నపేటలో రూ.10 లక్షలతో రెండు, ధర్మారంలో రూ.5 లక్షలతో ఒకటి, హబ్సీపూర్‌లో రూ.10 లక్షలతో రెండు, తక్కళ్లపెల్లిలో రూ.5 లక్షలతో ఒకటి, ధరూర్‌లో రూ.10 లక్షలతో రెండు, మోతెలో రూ.10 లక్షలతో రెండు సీసీ రోడ్ల నిర్మాణాలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పూర్తి చేశారు. 5 నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయిలో బిల్లులు అందకపోవడంతో ప్రజాప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో పలు గ్రామ పంచాయతీల నుంచి 20 శాతం చెక్కులను తయారు చేస్తుండగా మిగతా 80 శాతం నిధులు ఉపాధిహామీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రావాల్సి ఉంది. జగిత్యాల మండలంలోని కొన్ని గ్రామాల్లో పనులు పూర్తి చేసిన చోట 80 శాతం బిల్లులు చెల్లింపులు జరిగాయి. మరికొన్ని గ్రామాల్లో పూర్తి స్థాయిలో బిల్లులు అందలేదని ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. 5 నెలలు గడిచినా బిల్లులు రాకపోవడంతో చేసిన అప్పులు కట్టలేక పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని వాపోతున్నారు. అప్పు తెచ్చిన వడ్డీ వ్యాపారుల దగ్గర సమాధానం చెప్పలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొంటున్నారు. సీసీ రోడ్ల బిల్లులు సకాలంలో చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



చల్‌గల్ గ్రామంలో నిర్మాణం పూర్తి చేసిన సీసీ రోడ్డు

వెంటనే బిల్లులు చెల్లించాలి..

-కవితరాజేందర్, సర్పంచ్, చల్‌గల్



జగిత్యాల మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అందరం ప్రభుత్వ ఆదేశాల మేరకు అవసరం ఉన్న చోట సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాం. 5 నెలలు గడుస్తున్నా బిల్లులు పూర్తి స్థాయిలో అందలేదు. వెంటనే బిల్లులు చెల్లించాలి.

అప్పులు చేశాం..

-ముదిగొండ శేఖర్, సర్పంచ్, గుల్లపేట



ప్రభుత్వ ఆదేశాలతో ఆయా గ్రామాల్లో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణాలను అప్పులు చేశాం. రోడ్ల నిర్మాణం చేపట్టాం. 5 నెలలు గడిచినా బిల్లులు రాకపో వడంతో వడ్డీలు పెరిగి పోతున్నాయి. ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలి. సకాలంలో బిల్లులు చెల్లించే ఏర్పాటు చేయాలి.

వేతనాలు పెంచాలని వినతి

జగిత్యాల టౌన్: ప్రభుత్వ జీవో 63 ప్రకారం పంచాయతీ కార్మికులకు ఉన్న జీతాలపై రూ.5 వేలు పెంచాలని మంగళవారం సీఐటీయూ జగిత్యాల జిల్లా గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో డీపీవో రాజన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం అధ్యక్షుడు ముడుగం రాజలింగు మాట్లాడుతూ కార్మికులపై అధికారుల వేధింపులు అరికట్టేందుకు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కోరెపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన టీడీపీ నాయకులు

జగిత్యాల టౌన్: టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ అమెరికా పర్యటన పూర్తి చేసుకొని మంగళవారం స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌కు ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి రాజన్న జగిత్యాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోగ వెంకటేశ్వర్లు, నాయకులు సురేష్, దయాల మల్లారెడ్డి, వనమాల నిరంజన్, నవ్వోతు రవీందర్, కిషన్, అనంతుల గంగారెడ్డి, పాత రమేష్, వేముల శంకర్, మెరుగు శ్రీనివాస్, సురేందర్, అజ్గర్ ఖాన్, వనమాల శంకర్, గుమ్మడి సత్యం, లక్ష్మీపతి, సర్వేశ్వర్, ఢిల్లీ రామారావు తదితరులు ఉన్నారు.

'బాల్క సుమన్ దళిత వ్యతిరేకి'

జగిత్యాల టౌన్: పెద్దపెల్లి ఎంపీ బాల్క సుమన్ దళిత వ్యతిరేకియని జగిత్యాల టీడీపీ పట్టణ అధ్యక్షుడు బాలె శంకర్ ఆరోపించారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక లారీల దగ్ధం కేసులో దళిత యువకులను పోలీసులు అకారణంగా కొట్టడం బాధాకరమన్నారు. దళిత టీఆర్ఎస్ ఎంపీ బాల్క సుమన్ జరిగిన సంఘటనపై బాధితులను పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. మంత్రి కేటీఆర్‌కు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో అనంతుల గంగారెడ్డి, దూమాల తిరుపతి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం ఉన్నా అభివృద్ధి పట్టని అధికారులు

జగిత్యాల టౌన్: బల్దియాకు ఏటా 10 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా అభివృద్ధి దిశగా అధికారులు పని చేయడం లేదని జగిత్యాల టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జగిత్యాల పట్టణం సుందరీకరణ కోసం మంత్రి కేటీఆర్ రూ.50 కోట్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారని, బల్దియా అధికారులు ఇప్పటి వరకు పూర్తి స్థాయి అభివృద్ధి పనుల డీపీఆర్‌ను నివేదించలేదని అన్నారు. జిల్లా కేంద్రంలో కూరగాయల మార్కెట్ సమస్యగా మారడంతో నిరుపయోగంగా ఉన్న రైతు బజార్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందని, ఇప్పటికీ బల్దియా ఆధీనంలోకి తీసుకోకపోవడంతో మహిళా రైతులు రోడ్లపైనే కూరగాయలు విక్రయిరరిస్తున్నారని అన్నారు. పట్టణం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఇటీవల జగిత్యాల మీదుగా నాలుగు లైన్ల రహదారిని మంజూరు చేసిందన్నారు. ఏఎంసీ చైర్మన్ శీలం ప్రియాంకప్రవీణ్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, గుగ్గిళ్ల హరీష్, నాయకులు ఎలమాద్రి కిషోర్, ఉప్పరి రెడ్డి, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్ కుమార్



పెన్షనర్ల సంఘాలకు స్థలం కేటాయించాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్: జిల్లాలోని అన్ని మండలాల పెన్షనర్ల సంఘాలకు స్థలం కేటాయించాలని తెలంగాణ పెన్షనర్ల కేంద్ర సంఘం జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ శరత్‌ను కలిసి పెన్షనర్ల సంఘాలకు స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం సంఘం జ్ఞాపికలను కలెక్టర్‌కు అందజేశారు. సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో బొల్లం విజయ్, దిండిగాల విఠల్, సత్యనారాయణ, విశ్వనాథం, స్వామి, లక్ష్మీనర్సయ్య, నారాయణ, నర్సయ్య, విద్యాసాగర్, యాకూబ్, శంకరయ్య, భీమయ్య, కరుణ తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజుకు ఎమ్మార్పీఎస్ దీక్షలు



సంఘీభావం తెలుపుతున్న టీడీపీ నాయకులు

జగిత్యాల టౌన్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని స్థానిక తహసీల్ చౌరస్తాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జగిత్యాల మండల ఇన్‌చార్జి దుమాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. జిల్లా టీడీపీ అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. టీడీపీ నాయకులు బోగ వెంకటేశ్వర్లు, బాలె శంకర్, కోరుకంటి రాము, వనమాల నిరంజన్, దయాల మల్లారెడ్డి, పడిగెల గంగారెడ్డి, అజ్గర్‌షా, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశం పాల్గొన్నారు.

ఘనంగా ఆటో రిక్షా దినోత్సవం



సంబరాలు జరుపుకుంటున్న ఆటో డ్రైవర్లు

జగిత్యాల టౌన్: జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌లో మంగళవారం రాత్రి జగిత్యాల డీజిల్ ఆటో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆటో రిక్షా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ద్యావర శ్రీనివాస్, అబ్దుల్ బాబా, సహాయ గౌరవాధ్యక్షుడు బొల్లి శేఖర్, పాషా, కార్యవర్గ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



టీఆర్ఎస్వీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బాపురెడ్డి

కథలాపూర్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థి విభాగం మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని భూషణరావుపేటలోని తన స్వగృహంలో టీఆర్ఎస్వీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాపురెడ్డి మాట్లాడారు. కేజీ టూ పీజీ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్వీ అధ్యక్షుడు అందె స్వాగ త్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ చెల్లపల్లి అంజయ్య, వైస్ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు, చెక్కపల్లి రాజు, జిల్లా రాజు, అజయ్ పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రదీప్

కోరుట్ల: భారతీయ జనతా పార్టీ ఓబీసీ సెల్ జిల్లా ఉపా ధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మచ్చ ప్రదీప్‌ను నియామకం చేసినట్లు మంగళవారం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాదర్ తెలి పారు. ఈ మేరకు పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రదీప్‌కు నియామక పత్రం అందించారు. కాగా ప్రదీప్ మాట్లాడుతూ తన నియామకం పట్ల సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు బాజోజి భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందూరి సత్యం, నాయకులు బదబత్తుల వేణు, గజ్జెల్లి రాజేంద్ర ప్రసాద్, తిరుమల వాసు, మహేశ్, శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం నియోజకవర్గ కన్వీనర్‌గా వెంకట్‌రెడ్డి

కోరుట్ల: తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్‌గా కాశిరెడ్డి వెంకట్‌రెడ్డిని నియామకం చేసినట్లు మంగళవారం విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కొండ యుగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి ముందుండాలన్నారు. కాగా వెంకట్‌రెడ్డి నియామకం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా తన నియామకం పట్ల సహకరించిన తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అమర్ దీప్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

కోరుట్లరూరల్: ప్రభుత్వ లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయడానికి ఉద్యోగులు, సిబ్బంది పనిచేయాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ సూచించారు. మంగళవారం అయిలాపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, కేసీఆర్ కిట్, రూబిళ్ల టీకాల పంపిణీ, హరితహారం కార్యక్రమ ఉద్దేశాలు, లక్ష్యాలు, పాటించాల్సిన అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

కోరుట్లరూరల్: కోరుట్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 2న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ తుమ్మనపల్లి భారతీ, ఎంపీడీఓ సంతోష్‌కుమార్‌లు మంగళవారం ప్రకటించారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు హాజరు కానున్నట్లు తెలిపారు. సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఘనంగా తీజ్ ఉత్సవాలు

కథలాపూర్: మండలంలోని పోతారం లొంక రామన్న గిరిజన తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు మంగళవారం జరిగయి. అడవులకు వెళ్లి సీత్లా భవానికి ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించారు. తండా నుంచి ఆటపాటలతో నూతన వస్త్రాలు ధరించి అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. గిరిజన కుటుంబాలు వన భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లొంక రామన్న ఆలయ కమిటీ చైర్మన్ సిరికొండ రాజేందర్, లోక్యా నాయక్, అంజయ్య, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

మొక్క మొక్కకూ నీరు..

- కల్లూరులో విస్తృతంగా మొక్కలకు నీటిని పోసిన యువజనులు

కోరుట్లరూరల్: మండలంలోని కల్లూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ సలీం ఆధ్వర్యంలో, అయిలాపూర్ గ్రామంలో మంగళవారం యువజనులు, పలువురు నాయకులు, గ్రామస్థులు మొక్క.. మొక్కకు నీటిని పోశారు. ప్రతీ మంగళవారం 'వాటరింగ్ డే' కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ శరత్ ఆదేశాల మేరకు పలువురు యువజనులు, నాయకులు మొబైల్ వాటర్ ట్యాంకర్‌తో పాటు గ్రామస్థులు బకెట్లు, బిందెల సహాయంతో ఇటీవల హరితహారం మూడో విడుత కార్యక్రమంలో భాగంగా మొక్క.. మొక్కకు నీటిని పోశారు. పలువురు అధికారులు సైతం మొక్కలకు నీటిని పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ఆర్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, వీఆర్వో సంధ్యారాణి, కార్యదర్శి ఎల్లయ్య, యువజన సంఘాల నాయకులు భూమాగౌడ్, రాజన్న, రాజారం, శీను, నారాయణ గౌడ్, నర్సయ్య, వెంకటేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


మొక్కలకు నీటిని పోస్తున్న నాయకులు


మొక్కలకు నీటిని పోస్తున్న అధికారులు

బీసీల స్థితిగతులు కమిషన్‌కు నివేదించాం..

- టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

కోరుట్ల: బీసీల వృత్తులు, జీవన స్థితిగతులపై రాష్ట్రంలోని 31 జిల్లాల్లో అధ్యయనం పూర్తి చేసి నివేదికలను బీసీ కమీషన్ చైర్మన్ రాములుకు నివేదించామని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలో టీబీసీ ఉద్యోగ జేఏసీ కోరుట్ల నియోజకవర్గ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల వృత్తులు, స్థితిగతులు ప్రభుత్వం నుంచి ఆశిస్తున్న సంక్షేమ పథకాలు, వారి సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, బీసీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లు తదితర అంశాలపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి సమగ్ర నివేదికను కమీషన్‌కు అందించినట్లు పేర్కొన్నారు. చట్ట సభల్లో బీసీలకు 56 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, సకాలంలో పదోన్నతులు ప్రకటించాలని కోరారు. కాగా టీబీసీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీబీసీ ఉద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బోగ శశిదర్, టీ రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ వకీల్, ఉద్యోగ జేఏసీ నాయకులు సీహెచ్ కృష్ణ, హన్మంతరెడ్డి, సత్యనారాయణ, విష్ణు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఆధార్, బ్యాంకు ఖాతాల అనుసంధానం

కథలాపూర్: ఉపాధి కూలీలకు వేతనాలు సక్రమంగా అందక సమస్యలు తలెత్తుతుండడంతో ప్రతీ జాబ్ కార్డుకు ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఉపాధి అధికారులు ప్రతీ కూలీ ఇంటికి వెళ్లి ఆ ప్రక్రియ ను నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు కూలీల ఒప్పంద పత్రంతో బ్యాంకు ఖాతా, ఆధార్ నంబర్ల ను అనుసంధానం చేస్తున్నామని ఏపీఓ తెలిపారు.

వేంకటేశ్వర ఆలయ ఆవరణలో 'హరితహారం'


కోరుట్లలో మొక్కలు నాటుతున్న ధర్మకర్తలు తదితరులు

కోరుట్ల: పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణ లో పలు నీడనిచ్చే మొక్కలు, పూల, పండ్ల మొక్కలను నాటి నీటి ని పోశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు హరితహారం మూడో విడుత కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటామని, వాటిని బాధ్యతగా పరిరక్షిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో దేవాలయ కమిటీ చైర్మన్ ఎలుగూరి కిరణ్, సభ్యులు రేగుల భూమానందం, చంద్రశేఖర్, గణేశ్, రమేశ్, మారుతీ, రాజశేఖర్, రమేశ్, శ్రీనివాస మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



రైతులకు వ్యవసాయ రుణాలు

- కే దేవరాజ్, కేడీసీసీ మేనేజర్

ప్ర: ఈ సీజన్‌లో రైతులకు వ్యవసాయ రుణాలు ఇస్తున్నారా..?

జ: 2017-18 సంవత్సరంలో భూషణరావుపేట విండోకు రూ. 60 లక్షలు రాగా రూ. 35 లక్షలు, సిరికొండ విండోకు రూ. 40 లక్షలకు గానూ 23 లక్షలు, గంభీర్ పూర్‌కు రూ. 50 లక్షలకు గానూ రూ. 20 లక్షల పంట రుణాలు పంపిణీ చేశాం. రుణాల ప్రక్రియ వేగవంతం చేశాం.

ప్ర: డిపాజిట్ల పరిస్థితి ఎలా ఉంది..?

జ: బ్యాంకులో ప్రస్తుతం రూ. 4 కోట్ల మేర ఖాతాదారుల డిపాజిట్లు ఉన్నాయి. రైతులు, పాలకవర్గం సహకారంతో బ్యాంకు అభివృద్ధి బాటలో పయనిస్తోంది.

ప్ర: కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు అమలు చేస్తున్నారా..?

జ: రైతులకు ఫసల్ బీమా యోజన, ఖాతాదారులకు జీవనజ్యోతి, జీవన సురక్షా, బీమా ప్రీమియంలు చెల్లించాలని సూచిస్తున్నాం. ప్రతీ ఖాతాదారునికి తప్పనిసరిగా చేస్తున్నాం. **- కథలాపూర్**

స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల: స్వర్ణకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలు కమిటీ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావును మంగళవారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడుతూ స్వర్ణకారులు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన స్వర్ణకారులకు అందించడానికి సహకరిస్తామన్నారు. కాగా ఇటీవల ప్రభుత్వ హామీల అమలు కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా ఎమ్మెల్యే నియామకం అవడంపై సంఘ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనపర్తి సత్యనారాయణ, నాయకులు వెగ్యారపు వెంకటాద్రి, మండలోజి శ్రీనివాస్, ఎగ్యారపు చంద్రశేఖర్, ఉరుమడ్ల నరేశ్, దురిశెట్టి సత్యనారయాణ, తుమ్మనపల్లి రాజేంద్ర ప్రసాద్, ఎలేశ్వరం ప్రకాశ్, కనపర్తి గజేందర్, దురిశెట్టి కరు ణాకర్, హరీశ్, పొలాస శేఖర్, తుమ్మనపల్లి శ్రీనివాస్, బెజా ్జరపు భాస్కర్, వెగ్యారపు లక్ష్మీనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కల్వకుంట్లను సన్మానిస్తున్న నాయకులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లలో తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మోరపెల్లిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన తల్లి పాల వారోత్సవంలో సీడీపీవో అరవింద మాట్లాడారు. గర్భిణులకు పోషకాహారం, బాలమృతం పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అంగన్‌వాడీ సూపర్ వైజర్ రాజయ్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బీఈడీ కళాశాలలో అష్టావదానం

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎల్‌ఎన్‌ఆర్ బీఈడీ కళాశాలలో అష్టావధాని తిగుళ్ల శ్రీహరి శర్మతో మంగళవారం అష్టావధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ రచయిత వి.నరసింహా రెడ్డి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రాజేంద్ర శర్మ, హర ఓం ప్రసాద్, కె.అశోక్, ఎ.ఉమ, టి.ఉమ, అనంత రెడ్డి, శ్రీకరణ్, సుమలత, సంగీత, సౌమ్య పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల టౌన్: చైనా వస్తువులు బహిష్కరించాలని మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలో స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ జాతీయ స్వదేశీ సురక్షా ఉద్యమ సమితి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాయి మధుకర్, మ్యాన మహేష్, రామాచారి, శ్రీనివాస్, మాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వెండి పళ్లెం బహూకరణ

రాయికల్: రాయికల్ ఆంజనేయ స్వామి ఆలయానికి మంగళవారం రాయికల్‌కు చెందిన బొమ్మకంటి నారాయణ-గంగుబాయి దంపతులు హారతి నిమిత్తం సుమారు రూ.10 వేలు విలువ చేసే వెండి పళ్లెం బహూకరించారు. పూజల అనంతరం ఆలయ ఈవో రాజేశ్వర్‌కు అందజేశారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బీర్‌పూర్: అనారోగ్యంతో మృతి చెందిన బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన చిట్నేని సుధాకర్‌రావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. జడ్పీటీసీ భూక్య సరళ, వైస్ ఎంపీపీ కోండ్ర రాంచంద్రా రెడ్డి, స్థానిక ఎంపీటీసీ మసర్తి జమునరమేష్, గుడిసె జితేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

పోలీసుల ఆర్థిక సహాయం

మేడిపల్లి: కొండాపూర్ గ్రామానికి చెందిన జంగిలి గంగాధర్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు. అతడికి భార్య ఐదుగురు చిన్నఆడ పిల్లలు ఉన్నారు. స్పందించిన ఎస్సై కిరణ్ కుమార్ మృతుడి భార్యకు మంగళవారం రూ.5 వేల నగదు అందజేశారు.

మైనార్టీ గురుకుల పాఠశాల కెప్టెన్, వైస్ కెప్టెన్‌ల ఎన్నిక

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్‌లో ఉన్న మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో కెప్టెన్, వైస్ కెప్టెన్‌లను మంగళవారం ఎన్నుకున్నారు. కెప్టెన్‌గా ఆరిఫా, వైస్ కెప్టెన్‌గా అన్‌కాన్ష మోక్షజ ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా మైనార్టీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ మహమూద్ అలీ అఫ్సర్ హాజరయ్యారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రుహీనా ఇమామ్ జుబీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివాజీ రైతు యువజన సంఘం అధ్యక్షుడిగా లింగారెడ్డి

రాయికల్: రాయికల్ శివాజీ రైతు యువజన సంఘం అధ్యక్షుడిగా ఎద్దండి లింగారెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కొయ్యడి మహిపాల్ రెడ్డి, కోశాధికారిగా బొడగం నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బొడగం మోహన్ రెడ్డి, పారిపెల్లి చొక్కారెడ్డి, పటేల్ గోపాల్ రెడ్డి, తురగ మల్లారెడ్డి ఎన్నికయ్యారు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత


మొక్కలు నాటుతున్న చైర్ పర్సన్


మొక్కలకు నీరుపోస్తున్న అధికారులు


రాయికల్ మండలంలో..

జగిత్యాల టౌన్: హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జగిత్యాల బల్దియా చైర్‌పర్సన్ విజయలక్ష్మి దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్‌లో జగిత్యాల హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాటిన మొక్కలు ఎదిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు డెక్క శ్రవణ్, కౌన్సిలర్ బండారి వాణిరాజిరెడ్డి, సభ్యులు సైమన్, రిచర్డ్, కిరణ్, వరుణ్, దినాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలం గుల్లపేటలో మంగళవారం వాటర్ డే కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని డంపింగ్ యార్డ్ వద్ద నాటిన మొక్కలకు నీరు పోసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ మంగళవారం నాటిన మొక్కలకు నీరు పోసి వాటిని సంరక్షించాలని అధికారులు ప్రజలకు సూచించారు. సర్పంచ్ ముదిగొండ శేఖర్, పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మి, కారోబార్ అబ్దుల్లా, వీసీవో విజయలక్ష్మి, తోటమాలి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయికల్‌లో..

రాయికల్: మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని ఎంపీడీవో బాలె శివాజీ అన్నారు. మండలంలోని ఇటిక్యాల, రాయికల్ గ్రామాల్లో వాటర్ డే సందర్భంగా మంగళవారం హరితహారంలో నాటిన మొక్కలకు నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేక మొక్కలు వాడిపోతున్నాయని, నీరు పోసి వాటిని రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రప్రకాశ్, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఈవోపీఆర్‌డీ శ్యాంసుందర్ రావు, కార్యదర్శి వాసవి తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో హరితహారం విజయవంతం చేయాలి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో విరివిగా మొక్కలు నాటాలని, హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో హరితహారంపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. జిల్లాలోని 510 ప్రభుత్వ ప్రాథమిక, 87 ప్రాథమికోన్నత, 214 ఉన్నత పాఠశాలలు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన, మైనార్టీ వర్గాల ఆశ్రమ పాఠశాలల్లో మొక్కలు నాటాలని, హరిత దళాలను ఏర్పాటు చేసి వివరాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలోని 346 ప్రైవేట్ పాఠశాలల్లో మొక్కలు నాటించాలన్నారు. విద్యా సంస్థల్లో వారంలోగా మొక్కలు నాటడం పూర్తి చేయాలని, నాటిన మొక్కలకు రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ అరుణశ్రీ, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన


రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెలే

బీర్‌పూర్: మండలంలోని తుంగూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి తరగతి గది కూలిపోయింది. సమస్యపై 'కూలిన పాఠశాల భవనం' అనే శీర్షికన మంగళవారం ప్రచురితమైన కథనానికి జగిత్యాల ఎమ్మెల్యే జీవన్ రెడ్డి స్పందించారు. మంగళవారం పాఠశాల భవనాన్ని పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్ల సమస్యపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించారు. జడ్పీటీసీ భూక్య సరళ, వైస్ ఎంపీపీ కోండ్ర రాంచంద్రా రెడ్డి, నాయకులు గుడిసె జితేందర్ యాదవ్, మసర్తి రమేష్ తదితరులు ఉన్నారు.

టీఆర్‌ఎస్‌వీ సభ్యత్వ నమోదు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని అవంతి డిగ్రీ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాలలో మంగళవారం టీఆర్‌ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ ప్రభాత్‌సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వంద మంది విద్యార్థులకు సభ్యత్వం అందజేశారు. ప్రభుత్వం విద్యార్థుల ఉన్నతికి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరిఫ్, ప్రభు, నరేందర్, రాజు, నవీన్, గణేష్ పాల్గొన్నారు.

రాయికల్: మండల కేంద్రంలోని శ్రీనిధి జూనియర్ కళాశాలలో మంగళవారం టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం సభ్యత్వ నమోదును యూత్ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ ప్రారంభించారు. సభ్యత్వ నమోదులో విద్యార్థులు చురుకుగా పాల్గొంటున్నారని వివరించారు. నాయకులు తిరుపతి, చంద్రతేజ, ఇమ్రాన్, అజయ్, ప్రణయ్, తిరుపతి, మహేందర్, తిరుపతి, సురేష్, నవీన్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సభ్యత్వం అందజేస్తున్న ప్రభాత్ సింగ్

ఇసుక మాఫియాను పెంచి పోషిస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అడ్లూరి

ధర్మపురి: టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇసుక మాఫియాను పెంచి పోషిస్తోందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆరోపించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తామనుకున్నారని, పోలీసులు అమాయకులపై దాడులు చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరెళ్ల ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆందోళన కొనసాగిస్తామన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాల్ల ఎల్లాగౌడ్, ఎంపీటీసీలు దినేష్, మల్లేశం, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి గణేష్, మండల అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, సత్యనారాయణ, రఫియొద్దీన్, తిరుపతి, లక్ష్మణ్, రమేష్, నూనె సంతోష్, రాకేష్ పాల్గొన్నారు.

కాలువ గట్ల పరిశీలన

మేడిపల్లి: శ్రీరాంసాగర్ కాకతీయ కాలువ గట్లను తహసీల్దార్, ఎంపీడీవో పరిశీలించారు. హరితహారం మొక్కలు నాటేందుకు కాలువ గట్లను చదును చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ గట్లపై ఆక్రమణలను తొలగించాలని, ప్రాజెక్ట్ భూమిని ప్రభుత్వానికి స్వాధీనపరచాలని సూచించారు. కాలువ గట్లకు మొక్కలు నాటేందుకు గుంతలు తీయాలని ఆదేశించారు.

అర్పపల్లి పాఠశాలలో గ్రీన్ డే

సారంగాపూర్ : మండలంలో అర్పపల్లి జడ్పీటీసీ పాఠశాలలో గ్రీన్ డే సందర్భంగా మంగళవారం విద్యార్థులు మొక్కలకు నీరు పోశారు. ప్రతీ ఒక్కరు మొక్కలను సంరక్షించాలని సూచించారు.


అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణకు హైదరాబాద్‌లో స్వాగతం పలుకుతున్న జగిత్యాల జిల్లా టీడీపీ నాయకులు

నేరెళ్ల ఘటన బాధితులకు బెయిల్ మంజూరు

నేడు జైలు నుంచి విడుదల

కరీంనగర్ క్రైం/లీగల్/సిరిసిల్ల: ఇసుక లారీలను దహనం చేశారనే కేసులో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఎనిమిది మందికి మంగళవారం కరీంనగర్ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో వారు బుధవారం జైలు నుంచి విడుదల కానున్నారు.

జూలై 2న జిల్లెల్ల వద్ద ఇసుక లారీ ఢీకొని ఎరుకల భూమయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. దీంతో ఆగ్రహించిన ఆయన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఆరు ఇసుక లారీలను దహనం చేసి మరికొన్నింటిని ధ్వంసం చేశారు. ఈ ఘటనలో పోలీసులు కొందరిని బాధ్యులుగా గుర్తించి కేసులు నమోదు చేశారు. అందులో ఎనిమిది మందిని జూలై 4న అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతంలో విచారణ చేపట్టి 9న కోర్టులో హాజరుపర్చారు. అదేరోజు కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. అయితే తీవ్ర గాయాలున్న కారణంగా జైలు సూపరింటెండెంట్ ఎన్ శివకుమార్‌గౌడ్ ఆ ఎనిమిది మందిని రిమాండ్‌కు తీసుకోవడానికి నిరాకరించారు. దీంతో సిరిసిల్ల పోలీసులు వారిని ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షల అనంతరం కోర్టు ద్వారా మళ్లీ జైలుకు తరలించారు. అనంతరం బాధితులు పసుల ఈశ్వర్, చీకోటి శ్రీనివాస్, చెప్యాల బాలరాజు, బోల హరీశ్, గంధం గోపాల్, బాణయ్య, గణేశ్, బత్తుల మహేశ్‌లను చికిత్స కోసం జైలు సూపరింటెండెంట్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బాధితులను పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు వారాలపాటు చికిత్స అనంతరం జైలుకు తరలించారు. ఈ ఘటనపై పలు పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నేతలు, విరసం నేత వరవరరావు బాధితులను పరామర్శించి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. కాగా బాధితుల తరపున బెయిల్ కోసం దరఖాస్తు చేయగా మంగళవారం షరతులతో కూడిన బెయిల్ కరీంనగర్ కోర్టు మంజూరు చేసింది. ఒక్కొక్క వ్యక్తి రూ.10 వేల వంతున ఇద్దరి పూచీకత్తును సమర్పించాలని, నెల రోజులపాటు వేములవాడలో ఉండాలని, వేములవాడ వదిలి ఎక్కడికి వెళ్లరాదని, వారంలో రెండు రోజులు బుధ, ఆదివారాల్లో స్థానిక పోలీసు ఠాణాలో హాజరుకావాలని, అత్యవసర పరిస్థితుల్లో వేములవాడ నుంచి పోయేందుకు కోర్టు అనుమతి పొందాలని షరతులను విధించింది. ఈ మేరకు కరీంనగర్ కోర్టు బెయిల్ ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం రాత్రి వరకు బెయిల్ మంజూరి కాపీలు జైలుకు అందకపోవడంతో వారిని బుధవారం విడుదల చేయనున్నారు. కరీంనగర్ కోర్టు ఇచ్చిన బెయిల్ మంజూరు పత్రాలు సిరిసిల్ల కోర్టుకు అందిన తర్వాత పూచీకత్తును సమర్పించిన తర్వాత ఆ పత్రాలు కరీంనగర్ జైలుకు అందితేనే విడుదల అవుతారు. ఈ ప్రక్రియ అంతా ముగిసే సరికి బుధవారం సాయంత్రం కావచ్చని అధికారులు తెలిపారు. కాగా నేరెళ్ల, రాంచంద్రాపూర్, జిల్లెల్ల గ్రామాలకు చెందిన బాధితులకు కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదవశాత్తు ఒరిస్సా కూలీ మృతి

మంథని (రామగిరి): రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంగళవారం బోర్ వేస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో ఒరిస్సాకు చెందిన ఉమాగౌడ్(31) అనే కూలీ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బోరు వేస్తుండగా మిషన్ ఆపరేటర్ రామకాంతుల రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి అజాగ్రత్తగా డ్రిల్‌ను స్పీడ్‌గా పైకి ఎత్తడంతో అక్కడే పని చేస్తున్న ఉమాగౌడ్ ఛాతీపై బరువు గల పైప్ రాడ్ పడటంతో కింద పడిపోయాడు. దీంతో తోటి కూలీలు హుటాహుటిన పెద్దపల్లి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోలో నుంచి కిందపడి వృద్ధురాలి మృతి

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన వెంకటమ్మ (60) అనే వృద్ధురాలు వంకాయగూడెం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వెంకటమ్మ కరీంనగర్ నుంచి మొలంగూర్‌కు ఆటోలో వస్తుండగా ఆటోలో నుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంకటమ్మను హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఏటీఎం మోసం...


● రూ.50 వేలు డ్రా

కరీంనగర్ క్రైం: కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన ములుగూరు రాములు అనే రిటైర్డ్ ఉద్యోగి ఏటీఎం కార్డును మార్చిన గుర్తు తెలియని వ్యక్తి అతని ఖాతాలోని రూ.50 వేలు డ్రా చేశాడు. ఈ మేరకు గుర్తు తెలియని వ్యక్తిపై కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. రాములు మంగళవారం తన ఏటీఎం కార్డును తీసుకుని మంకమ్మతోటలోని ఎస్‌బీహెచ్ ఏటీఎంకు వెళ్లాడు. అక్కడ గుర్తు తెలియని వ్యక్తి ఏటీఎంలో నుంచి డబ్బులు డ్రా చేస్తున్నట్లు నటించాడు. దీనిని గమనించని రాములు తన ఏటీఎం కార్డుతో జీతం డబ్బులు డ్రా చేయటానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న ఆ వ్యక్తి తను సహాయం చేస్తున్నట్లు నటించి రాములు కార్డును తారుమారు చేశాడు. ఇది గమనించని రాములు ఏటీఎంలో డబ్బులు రాలేదని భావించి ఇంటికి వెళ్లిపోయాడు. కొంతసేపటి తరువాత అనుమానంతో ఖాతాను పరిశీలించగా రూ.50 వేలు డ్రా అయినట్లు గుర్తించి లబోదిబోమన్నాడు. దీంతో రాములు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరి ఆత్మహత్య

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మద్యానికి బానిసైన సింగరేణి కార్మికుడు గోదావరిఖని అడ్డగుంటపల్లిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రామగిరి మండలంలోని రత్నాపూర్ శివరాంనగర్‌లో పేపర్‌బాయ్‌గా పని చేసే ఓ బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.


శంకరయ్య మృతదేహం


నిరీక్షన్ మృతదేహం

కోల్‌సిటీ: గోదావరిఖని అడ్డగుంటపల్లిలో నివాసముండే నాంపల్లి శంకరయ్య(55) సోమవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. ఆర్‌జీ-1 పరిధిలోని జీడీకే 2 ఇంక్లైన్‌లో పనిచేసే శంకరయ్య గత కొంత కాలంగా మద్యానికి బానిస కావడంతో పక్షవాతం వచ్చింది. విధులకు వెళ్లకపోవడంతో సింగరేణి నోటీసు పంపింది. ఈ మధ్యకాలంలో శంకరయ్య మానసిక పరిస్థితి బాగా లేక భార్య గంగమ్మను బండలతో కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతుండడంతో ఆమె హైదరాబాద్‌లో ఉన్న తన కొడుకు వద్దకు రెండు నెలల క్రితం వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న శంకరయ్య మనోవేదనతో రాత్రి ఇంటిపై ఉన్న సిమెంట్ పిల్లర్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన చుట్టు పక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. వన్‌టౌన్ ఎస్‌ఐ దైవయ్య, ఏఎస్‌ఐ శారద ఘటన స్థలానికి చేరుకుని శంకరయ్య భార్య నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

శివరాంనగర్‌లో బాలుడి..

మంథని(రామగిరి): రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి శివరాంనగర్‌లో చిప్పకుర్తి నిరీక్షన్(14) అనే బాలుడు ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్‌ఐ శంకర్‌యాదవ్ తెలిపారు. నిరీక్షన్ పేపర్ బాయ్‌గా పని చేస్తున్నాడని, అతని వద్ద ఉన్న డబ్బుల కోసం ఏజెంట్ రాజు వేధించడంతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తల్లి స్వరూప ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తూకంలో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

● కిలో బాటు.. తూకం 700గ్రాములు

జమ్మికుంట: తూకంలో మోసం చేస్తూ పోలీసులకు చిక్కాడు ఓ వ్యక్తి. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డి వివరాలను వెల్లడించారు.

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం పూర్ణచందర్ అనే వ్యక్తి ఆటో ట్రాలీలో దానిమ్మకాయలు అమ్ముతూ ఉంటాడు. రోజులాగే కిలో రూ.50లు అంటూ విక్రయిస్తున్నాడు. తూకంపై అనుమానం వచ్చిన వినియోగదారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కిలో బాటును మరో చోట తూకం వేసి చూడగా, 700 గ్రాములు చూపించడంతో వెంటనే అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తూకంలో ఎవరైన మోసానికి పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.



పూర్ణచందర్ అరెస్ట్‌ను చూపిస్తున్న సీఐ ప్రశాంత్‌రెడ్డి

బంధువులను చూడడానికి ఆసుపత్రికి వెళ్లి ఒకరి మృతి

కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో బంధువులను చూడటానికి వెళ్లిన చెల్లోజు మురళీకృష్ణ(35) ఒక్కసారిగా అనారోగ్యానికి గురై మృతి చెందాడని కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు తెలిపారు. మూర్ఛ లేదా గుండెపోటుతో మృతి చెంది ఉంటాడని మృతుడి భార్య చెల్లోజు రమ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గల్ఫ్ నుంచి
స్వగ్రామానికి చేరిన మృతదేహం


శవ పేటిక వద్ద రోదిస్తున్న బంధువులు

గంభీరావుపేట: మండలంలోని నాగంపేట తండాకు చెందిన భూక్య శంకర్ మృతదేహం గల్ఫ్ నుంచి మంగళవారం స్వగ్రామానికి చేరుకుంది. శంకర్ మస్కట్‌లో జూలై 5న గుండెపోటుతో మృతి చెందాడు. 26 రోజులకు గల్ఫ్ నుంచి స్వగ్రామమైన నాగంపేటకు మృతదేహం చేరింది. రెండేళ్ల క్రితం కంపెనీ వీసాపై రూ.2 లక్షలు అప్పు చేసి శంకర్ గల్ఫ్ వెళ్లాడు. కంపెనీలో చాలీచాలనీ జీతం ఉండడంతో ఏడాది కిందటే శంకర్ కంపెనీ విడిచి బయట పనిచేస్తున్నాడు. గల్ఫ్‌లో పని సరిగా లేక ఇక్కడ చేసిన అప్పులకు వడ్డీ పెరిగిపోవడంతో శంకర్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఉన్నట్టుండి ఛాతీలో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు మృతి చెందాడు. మంత్రి కేటీఆర్ చొరవ తీసుకొని గల్ఫ్ దేశ ప్రతినిధితో మాట్లాడి మృతదేహాన్ని తొందరగా తెప్పించడానికి కృషి చేశారు. మృతుడికి భార్య లలిత, కూతురు సంజన, కొడుకు తిరుపతి ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

చొప్పదండిలో గంజాయి పట్టివేత


అరెస్టు చూపుతున్న సీఐ రమేశ్

చొప్పదండి: చొప్పదండి మండల కేంద్రంలో గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. కరీంనగర్ అశోక్‌నగర్‌కు చెందిన సయ్యద్ చాంద్(25) మంగళవారం స్కూటర్ (ఏపీ15డి3240)పై చొప్పదండి వైపు వస్తుండగా గుమ్లాపూర్ క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు తనిఖీ చేయగా అరకిలో గంజాయి లభించింది. గంజాయిని స్వాధీనం చేసుకొని చాంద్‌ను అరెస్టు చేసినట్లు సీఐ రమేశ్ తెలిపారు. తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ చంద్రశేఖర్, సిబ్బందిని అభినందించారు. వారికి రివార్డులు అందజేయనున్నట్లు సీఐ తెలిపారు. కొత్తగూడెం జిల్లా నుంచి తక్కువ ధరకు చాంద్ గంజాయి కొనుగోలు చేసి ఈ ప్రాంతంలో విక్రయిస్తున్నాడని సీఐ తెలిపారు.

అత్యాచార యత్నం.
నిందితుడి అరెస్టు

మల్లాపూర్: మూడు రోజుల క్రితం ఓ బాలికపై అత్యాచార యత్నం చేసిన దాసరి పృథ్వీరాజ్ (19) అనే యువకుడిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ సతీశ్ తెలిపారు. మొగిలిపేటలో బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారయత్నం చేసినట్లు తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ సతీశ్ తెలిపారు.

విదేశాలకు పంపిస్తానని మోసం

● కేసు నమోదు

కరీంనగర్ క్రైం: విదేశాలకు పంపిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డకు చెందిన ఖజాజలాలొద్దీన్, అజ్మత్‌పురకు చెందిన షేక్ బురాన్‌లపై చీటింగ్ కేసు నమోదు చేశామని కరీంనగర్ రెండవ ఠాణా సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు. అజ్మత్‌పురకు చెందిన మోయినొద్దీన్‌తో పాటు మరో ఇద్దరి వద్ద రూ.2.20 లక్షలు తీసుకుని మారిషస్‌కు పంపిస్తామని నమ్మబలికాడు. నెలలు గడుస్తున్నా విదేశాలకు పంపించకుండా ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించక పోవడంతో వారు మోసం చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తాం

● అర్‌అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ● మానేరుపై వంతెన నిర్మాణ పనులకు ఆర్థిక మంత్రి ఈటలతో కలిసి శంకుస్థాపన

ముత్తారం: తమది మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తామని ఖమ్మంపల్లి, ఓడేడ్‌ల వద్ద మానేరు నదిపై నిర్మించనున్న వంతెనలే అందుకు నిదర్శనమని అర్‌అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. మండలంలోని ఖమ్మంపల్లి సమీపంలోని మానేరు నదిపై రూ.50 కోట్లతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులకు ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌తో కలిసి తుమ్మల నాగేశ్వర్‌రావు మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మానేరు నదిపై రెండు వంతెనలు నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసిందని అర్‌అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. ఈటల ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు తమ శాఖ నుంచి రూ.283 కోట్లను అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వాలు జీవోలు మాత్రమే ఇచ్చాయని, మంజూరైన నిధులను కూడా ఖర్చు చేయలేని దుస్థితిలో పాలించాయన్నారు. ఆరు సాగునీటి ప్రాజెక్టులకు ఫారెస్టు క్లియరెన్స్ తెచ్చిన ఘనత, ఉగాది నాటికి ఇంటింటికి తాగునీటిని సరఫరా చేసే ప్రక్రియ టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తమ ప్రభుత్వాన్ని అబాసు పాలు చేసేందుకే చిన్న సంఘటనకు కూడా ఢిల్లీ నుంచి నాయకులను రప్పించి రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు.


మాట్లాడుతున్న మంత్రి తమ్ముల నాగేశ్వర్‌రావు

ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ నిజాం కాలం నుంచి నేటి వరకు మంథని నియోజకవర్గంలో నదులు, వాగులు దాటేందుకు ప్రజలు అనేక ఇబ్బందులు పడే వారన్నారు. 57ఏళ్ల పాలనలో గత ప్రభుత్వాలు మానేరునదిపై రెండు వంతెనలు నిర్మిస్తే, మూడు సంవత్సరాల్లోనే తమ ప్రభుత్వం మూడు వంతెనలు మంజూరు చేసిందన్నారు. ఖమ్మంపల్లి, ఓడేడ్‌ల వద్ద వంతెనల నిర్మాణంతో భూపాలపల్లి, వరంగల్ వెళ్లేందుకు ప్రజలకు రవాణా భారం తగ్గుతుందని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడు తోందని ప్రభుత్వ సలహాదారుడు వివేక్ తెలిపారు. ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ గత ఏడాది ఓడేడ్ వద్ద మానేరుపై వంతెననిర్మాణ పనులు ప్రారంభించినప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సం వత్సరం గడువుకు వారం ముందే ఖమ్మంపల్లిలో మానేరుపై వంతెన నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ముత్తారం, మల్హార్ మండలాలు అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. మూడేళ్ల పాలనలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం మానేరుపై రెండు వంతెనలు మంజూరు చేసిందన్నారు. మానేరు నదిపై రెండు చెక్ డ్యాంల మంజూరుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుతో రెండేళ్లలో ఉత్తర తెలంగాణ కోన సీమను తలపించబోతుందన్నారు. ఐకేపీ మండల సమాఖ్యకు మంజూరైన రూ.1.20 కోట్ల చెక్కును పంపిణీ చేశారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, ఐసీడీఎస్ ఆర్గనైజర్ విజయారెడ్డి, ఎంపీపీలు అత్తె చంద్రమౌళి, ఏగోళపు కమలశంకర్‌గౌడ్, జెడ్పీటీసీలు మూల సరోజనపురుషోత్తంరెడ్డి, మందల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు ఎక్కేటి అనంతరెడ్డి, గుజ్జుల రాజిరెడ్డి, ఏఎంసీ చెర్మన్ మంజుల, కిరణ్, సర్పంచ్‌లు తీర్థాల లక్ష్మయ్య, చెలుకల అశోక్, ఇల్లెందుల అశోక్, శంకెసి రవీందర్, ఎంపీటీసీ బండారి సుధాకర్, శ్రీమల్ల ఆహాల్య, నాయకులు పోతిపెద్ది కిషన్‌రెడ్డి, పూదరి సత్యనారాయణ, ఏగోళపు శంకర్‌గౌడ్, రొడ్డ శ్రీనివాస్, బేతు కుమార్, మేడగోని సతీష్ పాల్గొన్నారు.

రూ. 7 కోట్లతో సింథటిక్ ట్రాక్

● జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు

● ఎంపీ వినోద్‌కుమార్

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో క్రీడాకారుల సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ఏర్పాటు కోసం రూ.7 కోట్లు మంజూరయినట్లు ఎంపీ వినోద్‌కుమార్ తెలిపారు. తెలంగాణలోనే కరీంనగర్ ముఖ్య పట్టణమైనందున జిల్లా కేంద్రంలో సింథిటిక్ ట్రాక్‌ను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ద్వారా కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి విజయ్‌గోయల్‌ని కలిసి కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఖేలో ఇండియా పథకం కింద రూ. 7 కోట్లు మంజూరు చేశారు. ఈ ట్రాక్‌ను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నారు. దీంతో ప్రాంతీయ పాఠశాలలో శిక్షణ పొందుతున్న రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 250 మంది బాల బాలికలతో పాటు జిల్లాలోని క్రీడాకారులకు ఈ ట్రాక్ ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ ట్రాక్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను అతి తక్కువ కాలంలో తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడానికి కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ డి దినకర్‌బాబులకు, సిబ్బంది అశోక్‌కుమార్, డీడీ రమణ, రవీందర్ తదితరులు సహకారమందించారు. కరీంనగర్‌కు మంజూరైన సింథిటిక్ ట్రాక్ రాష్ట్రంలోనే మూడోది. ఈ ట్రాక్ ఏర్పాటు వల్ల కరీంనగర్ జిల్లా క్రీడాకారులకే కాకుండా ఉత్తర తెలంగాణ అథ్లెటిక్ క్రీడాకారులకు వరప్రదాయని కానున్నది. అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ ఏర్పాటు చేయడంతో జిల్లాస్థాయి క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలతో పాటు ఒలంపిక్ మెడల్స్ సాధించే అవకాశం కలుగుతుంది. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల నిర్వహణకు సైతం వేదికగా కరీంనగర్ నిలువనున్నది. ట్రాక్ నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు చేయించిన కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్‌కు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి, నందెల్లి మహిపాల్, సభ్యులు, కృతజ్ఞతలు తెలిపారు.

జగిత్యాల నుంచి షిర్డీ వరకు ప్రత్యేక రైలు

● రైల్వే మంత్రికి విన్నవించిన నిజామాబాద్ ఎంపీ కవిత

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాల నుంచి షిర్డీకి రైల్వే సర్వీస్‌ను పొడిగించాలని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభును కలిసి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయతో కలిసి ఆమె రైల్వే శాఖ మంత్రిని కలిశారు. జగిత్యాల జిల్లా కేంద్రమైనందున రైల్వే సర్వీస్‌ను పెంచి దేశవ్యాప్తంగా కనెక్టివిటీని పెంచాలని కోరారు. జగిత్యాల వరకు తిరుపతి, లోకమాన్య సర్వీస్‌ను పొడగించాలని, వరంగల్-షిర్డీ మధ్య కొత్త సర్వీస్‌ను ఆరంభించాలన్నారు. ప్రస్తుతం కరీంనగర్ నుంచి తిరుపతి పుణ్యక్షేత్రం వరకు వారానికి ఒక్క రోజే రైల్వే లైన్ ఉందని, దాన్ని వారంలో ఐదు రోజులకు పెంచాలని గతంలో ఎంపీ వినోద్ కుమార్ విన్నవించారని గుర్తు చేశారు. కరీంనగర్-తిరుపతి సర్వీస్‌ను జగిత్యాల వరకు పొడిగిస్తే జగిత్యాలతోపాటు నిర్మల్, ఆసిఫాబాద్ ప్రజలకు కూడా ఉపయోగపడుతుందన్నారు. విజయవాడ, కాజీపేట కూడళ్లతో కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ముంబాయి నుంచి నిజామాబాద్ వరకు లోకమాన్య సర్వీస్ నడుస్తోందని, దాన్ని కరీంనగర్ వరకు పొడగించాలని కోరారు. ముంబాయి-నిజామాబాద్-మెట్‌పల్లి-కోరుట్ల-జగిత్యాల-కరీంనగర్ వరకు పొడగిస్తే ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. మొదటి నుంచి జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు ముంబాయితో మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. జగిత్యాలను ఇతర జిల్లాలతో అనుసంధానం చేస్తే 9 పుణ్యక్షేత్రాలకు ఇక్కడి ప్రజలు రైలు మార్గం ద్వారా వెళ్లే వెసులుబాటు ఉంటుందన్నారు. జగిత్యాల రైల్వే స్టేషన్‌లో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డుకు రైల్వే గేట్లు అడ్డంగా ఉన్నాయని, గత పాలకుల తప్పిదం వల్ల ఇది జరిగిందని చెప్పారు. ఆ ప్రాంతంలో ఓవర్ బ్రిడ్జి నిర్మించి రోడ్డును ఉపయోగంలోకి తేవాలని కోరారు. జగిత్యాల నుంచి మేడిపల్లి, ఇబ్రహీంపట్నంలో ప్రత్యేక రైల్వే స్టేషన్‌లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.


రైల్వే శాఖ మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ కవిత

పోలీసుల వేధింపులు భరించలేకే ఆత్మహత్యాయత్నం

● సివిల్ మ్యాటర్‌లో పోలీసుల అత్యుత్సాహం ● పౌర హక్కుల సంఘం నాయకుల వెల్లడి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: పోలీసుల వేధింపులు భరించలేకనే జగిత్యాలలోని జంబిగద్దె ప్రాంతానికి చెందిన భైరి రాజేశ్వరి అనే వితంతువు సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు నిజ నిర్ధారణలో వెల్లడయిందని పౌర హక్కుల సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఏనుగు మల్లారెడ్డి, కోశాధికారి చుక్క గంగారెడ్డి, కార్యవర్గ సభ్యుడు వేల్పుల బాలయ్య మంగళవారం తెలిపారు. వారు మాట్లాడుతూ బాధితురాలు తనకు జరిగిన అన్యాయం గూర్చి మొదట ఎస్పీ అనంతశర్మకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిందన్నారు. నిందితులతో చేతులు కలిపిన పోలీసులు రెండు రోజుల తర్వాత భైరి రాజేశ్వరి, ఆమె కుటుంబ సభ్యులు, బంధువులపై తప్పుడు కేసు పెట్టి వేధించారని ఆరోపించారు. తాము చెప్పినట్లు విని ఆస్తిని వదులుకోకుంటే పీడీయాక్ట్ నమోదు చేస్తామని జగిత్యాల పోలీసులు, బాధితులను వేధించినట్లు తమ నిజ నిర్ధారణలో తేలినట్లు వివరించారు. భైరి రాజేశ్వరి భర్త చనిపోక ముందు ఇంటిని తాకట్టుపెట్టి అప్పు తీసున్నారు. ఆ అప్పు కింద ఇంటిని కబ్జా చేయాలని చూస్తున్న నిందితులకు పోలీసులు సహకరిస్తూ సివిల్ మ్యాటర్లలో అత్యుత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. బాధితులను హింసించిన పోలీసులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

తప్పుల తడక...

- అస్తవ్యస్తంగా రెవెన్యూ రికార్డులు..
- జిల్లాలో 3.5 లక్షలకు పైగా సవరణల గుర్తింపు
- తీరనున్న రైతుల కష్టాలు

భూమి ఒకరిది.. రికార్డుల్లో మరొకరి పేరు.. మోఖాపై భూమి ఉన్నా పట్టాదారు పాసుపుస్తకంలో నమోదు కాదు.. కొన్ని చోట్ల ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం.. ఇలా రెవెన్యూ వ్యవస్థలో భూముల వివరాలు అస్తవ్యస్తంగా మారాయి. దీన్ని సరిచేయడానికి అధికారులు రికార్డుల శుద్ధీకరణ కార్యక్రమం చేపట్టారు. ఫంక్షన్ హాళ్లు అద్దెకు తీసుకుని సామూహికంగా రికార్డుల సవరణ కార్యక్రమం చేపట్టారు.

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : రెవెన్యూ రికార్డులు తప్పుల తడకలుగా మారాయి. ఎన్నో ఏళ్లుగా రికార్డులు సవరణ చేయకపోవడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇప్పుడు రెవెన్యూ రికార్డుల సవరణకు శ్రీకారం చుట్టగా, జగిత్యాల జిల్లాలో కుప్పలు తెప్పలుగా తప్పులు బయట పడుతున్నాయి. అక్రమ పట్టా మార్పిడి, ఖాతా నెంబర్‌లో తేడాలు, సర్వే నెంబర్‌లో తేడాలు, విస్తీర్ణంలో తేడాలు, వెబ్‌ల్యాండ్ నమోదులో అవకతకవలు, ఇలా ఒక్కటేమిటి.. రెవెన్యూ రికార్డులు పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయి. ప్రభుత్వ ఆదేశాలతో సామూహికంగా రెవెన్యూ రికార్డుల సవరణలకు అధికారులు చర్యలు చేపట్టగా, వేలాది అవకతవకలు బయట పడుతున్నాయి. కొన్ని చోట్లయితే ఏకంగా వందలాది ఎకరాల అసైన్డ్ భూమి ఆక్రమణకు గురి కాగా, మరికొన్ని చోట్ల ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని పంటలు సాగు చేసుకుంటున్నారు. ఇలా జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు మూడున్నర లక్షల అవకతవకలు గుర్తించారు.

బయట పడుతున్న అవకతవకలు..

రెవెన్యూ రికార్డుల సవరణలో అనేక అవకతవకలు బయట పడుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొద్ది రోజులుగా రికార్డుల శుద్ధీకరణ కార్యక్రమం సాగుతోంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఆదేశాల మేరకు జగిత్యాల ఆర్డీవో డాక్టర్ ఎ.నరేందర్, మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీలు మండలాలవారిగా రికార్డుల సవరణ పనులను పర్యవేక్షిస్తున్నారు. గ్రామ భౌగోళిక విస్తీర్ణం, మొత్తం సర్వే నెంబర్లు, మొత్తం ఖాతా నెంబర్లు, సబ్ డివిజన్ నెంబర్లు, పట్టా మార్పిడి, వెబ్‌ల్యాండ్‌లో నమోదు, సర్వే నెంబర్‌లో తేడాలపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామ భౌగోళిక విస్తీర్ణం ఆధారంగా మొత్తం సర్వే నెంబర్లను తీసుకుని వెబ్ ల్యాండ్‌తో సరి చేస్తున్నారు. ఇప్పటివరకు మూడున్నర లక్షల మేరకు అవకతవకలు జరిగినట్లు తేలింది. పట్టా మార్పిడిలో 8443, వెబ్ ల్యాండ్‌లో 18,985, విస్తీర్ణంలో 6581 తేడాలను గుర్తించారు. సర్వే నెంబర్లలో 4851, ఖాతా నెంబర్లలో 8367, సర్వే నెంబర్లలో 1,04,393, ఖాతా నెంబర్లలో 1,86,927.. ఇలా అనేక తప్పులు బయట పడుతున్నాయి. జగిత్యాల పట్టణంలో 38,768, జగిత్యాల మండలంలో 35,427, ధర్మపురి మండలంలో 7449, మల్యాలలో 22,911, కొడిమ్యాల మండలంలో 12,668, బుగ్గారంలో 6866 తప్పులను గుర్తించారు. సారంగాపూర్ మండలంలో 15,635, బీర్‌పూర్‌లో 15,670, రాయికల్ మండలంలో 34,080, పెగడపల్లి మండలంలో 28,265, వెల్గటూర్ మండలంలో 10,789, గొల్లపల్లి మండలంలో 10,392.. ఇలా తప్పులు ఉన్నట్లు గుర్తించారు. కొత్త పహాణీల్లో వీటన్నింటినీ సరి చేసి, వెబ్‌ల్యాండ్‌తో సరి చూసుకుని వీటి ద్వారా గ్రామాల్లో ఉన్న సర్వే నెంబర్లవారీగా మరోమారు సరి చేయనున్నారు. ఇలా జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున రెవెన్యూ అవకతవకలు బయట పడుతున్నాయి. అనేక ఏళ్లుగా చిన్న చిన్న సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టు తిరిగినా సమస్యకు పరిష్కారం లభించలేదు. ప్రభుత్వ నిర్ణయంతో రైతుల ఇబ్బందులు తప్పనున్నాయి.



మల్యాలలో పహాణీలు సవరణ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది



మెట్‌పల్లిలో దాబాపై కూర్చుని సవరణ చేస్తున్న సిబ్బంది

ప్రభుత్వ భూముల గుర్తింపు

ప్రభుత్వం ఆధీనంలో ఉన్న అసైన్డ్ భూములను ఇప్పటికే తొమ్మిదిమార్లు పేదలకు అందించగా, ఇంకా పెద్ద సంఖ్యలోనే అసైన్డ్ భూమి ఉన్నట్లు గుర్తించారు. నిజానికి అసైన్డ్ భూమి ఎక్కడా లేదని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నప్పటికీ, రికార్డుల సవరణతో ధర్మపురి, బీర్‌పూర్, బుగ్గారం, సారంగాపూర్, గొల్లపల్లి, పెగడపల్లి మండలాల్లో దాదాపు వెయ్యి ఎకరాల అసైన్డ్ భూమి ఉన్నట్లుగా నిర్ధారణకు వచ్చారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్‌లో ఏకంగా అసైన్డ్ భూమిని ఆక్రమించుకుని పంట సాగు చేసుకుంటున్నట్లు ఆర్డీవో డాక్టర్ నరేందర్ గుర్తించారు. ధర్మపురి మండలం చిన్నాపూర్‌లో ఒకే సర్వే నెంబర్‌లో 1800 ఎకరాల భూమి ఉండగా, ఇక్కడ పెద్ద ఎత్తున అసైన్డ్ భూమి ఆక్రమణకు గురైనట్లు తేలింది. బీర్‌పూర్, సారంగాపూర్, గొల్లపల్లి, పెగడపల్లి మండలాల్లో పేదలకు అసైన్డ్ భూమి అందించగా, దాని పక్కనే ఉన్న భూమిని కూడా కబ్జాకు పాల్పడి సాగు చేసుకున్నట్లు కూడా గుర్తించారు.

వేగంగా సాగుతున్న సవరణలు

జిల్లాలో రెవెన్యూ రికార్డుల సవరణ వేగంగా సాగుతోంది. జిల్లాలో చాలా మంది వీఆర్‌వోలు నూతనంగా నియామకం కావడంతో రెవెన్యూ రికార్డులపై పూర్తి స్థాయిలో అవగాహన లేదు. దీంతో జిల్లా కలెక్టర్ శరత్ ఆదేశాల మేరకు జిల్లాలోని 300 మంది రెవెన్యూ ఉద్యోగులను గుర్తించి, రెవెన్యూ రికార్డుల సవరణలపై శిక్షణ ఇచ్చారు. జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్, మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీలు పర్యవేక్షిస్తూ సిబ్బంది చేత ఫంక్షన్ హాల్‌లలోనే సవరణలు చేయిస్తున్నారు. జగిత్యాలలోని పద్మనాయక కల్యాణ మంటపం, ఎస్‌వీఎల్‌ఆర్ గార్డెన్, గొల్లపల్లిలో రెడ్డి ఫంక్షన్ హాల్, పెగడపల్లిలో మార్కెట్ గోదాం, ఇబ్రహీంపట్నంలో తహసీల్దార్ కార్యాలయంలో, మెట్‌పల్లిలో కార్యాలయం పైఅంతస్థులో, వెల్గటూర్‌లో ఆర్‌ఆర్ కమ్యూనిటీ హాల్‌లో, కోరుట్లలో తహసీల్దార్ కార్యాలయంలో, మల్లాపూర్‌లోరెడ్డి ఫంక్షన్ హాల్‌లో, ధర్మపురిలో ఎంపీడీవో కార్యాలయంలో, రాయికల్‌లో వీఎస్ గార్డెన్‌లో, మల్యాలలో ముత్యంపేట రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సామూహికంగా రెవెన్యూ రికార్డుల సర్వే సాగుతోంది.

ఆక్రమణదారులపై చర్యలు..

డాక్టర్ జి.నరేందర్, ఆర్డీవో, జగిత్యాల




రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ వల్ల అనేక అవకతవకలు బయట పడుతున్నాయి. ఇప్పటికే దాదాపు 3 లక్షలకు పైగా చిన్న చిన్న పొరపాట్లను గుర్తించాం. వాటన్నింటినీ కలెక్టర్ శరత్ ఆదేశాల మేరకు నాలుగైదు రోజుల్లో సవరణలు చేస్తాం. వెబ్ ల్యాండ్‌తో సరి చూసుకుని, గ్రామాలకు వెళ్లి సర్వే నెంబర్ల ఆధారంగా రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ పూర్తిచేస్తాం.

గ్యాస్ 'బండ'

- ప్రతి నెల రూ.4 పెంపు
- రూ. 10.38లక్షల ఆర్థిక భారం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దశలవారిగా సబ్సిడీ ఎత్తివేతకు కార్యాచరణ రూపొందించింది. ప్రతి నెల రూ.4 ధర పెంచాలని నిర్ణయించింది. దీంతో జగిత్యాల జిల్లాలో సబ్సిడీ వంట గ్యాస్ ఉపయోగిస్తున్న ప్రజలపై నెలకు రూ.10.38 లక్షల భారం పడనుంది. వంట గ్యాస్ సిలిండర్లపై రాయితీ ఎత్తివేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఒకేసారి కాకుండా ప్రతి నెల ధర పెంచుతూ కొన్నాళ్ల తర్వాత పూర్తిగా సబ్సిడీకి స్వస్తి పలకాలని నిర్ణయించింది. సిలిండర్ ధరను ప్రతి నెల రూ.4 చొప్పున పెంచాలని చమురు సంస్థలకు ఆదేశాలు జారీ అయ్యాయి. వంట గ్యాస్‌కు నెలకు రూ.158 సబ్సిడీ లభిస్తోం ది. జగిత్యాల జిల్లాలో 20 ఎల్‌పీజీ డీలర్లు ఉన్నారు. జిల్లాలోని 18 మండలాలు, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. దీపం కనెక్షన్‌ల కింద జిల్లాలో 45,783, రెగ్యులర్ కింద 2,13,840 సబ్సిడీ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఒక్కో సబ్సిడీ సిలిండర్‌పై నెలకు రూ.4 పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో జిల్లా ప్రజలపై నెలకు రూ.10,38,492ల భారం పడనుంది. రానున్న రెండు సంవత్సరాల్లో సబ్సిడీ పూర్తిగా ఎత్తివేయనుండటంతో రూ.కోట్లల్లోనే ప్రజలపై భారం పడనుంది. ప్రభుత్వ నిర్ణయంపై పలువురు వ్యతిరేకత తెలుపుతున్నారు.



వంటగ్యాస్ సిలిండర్

నులి పురుగులు నివారిస్తేనే పిల్లల్లో ఎదుగుదల

జగిత్యాల టౌన్ : నులి పురుగులు నివారిస్తేనే పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకుంటారని జగిత్యాల జిల్లా ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుగంధిని అధ్యక్షతన జాతీయ నులి పురుగుల నివారణ, మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్‌పై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ, ప్రైవేట్ అధ్యాపకులు, వైద్యులు, ముస్లీం, క్రైస్తవ, హిందూ దేవాలయాల చైర్మన్లు, సెక్రటరీలు, ఎన్‌జీవోలు, లయన్స్, రోటరీ క్లబ్ అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ నెల 10న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం, 17న మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను అందజేసి నులి పురుగులను నివారించేలా చర్యలు చేపట్టాలన్నారు. 9 నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఎంఆర్ టీకాను వేయించాలన్నారు. అనంతరం కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ అరుణశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుగంధిని, ఉప వైద్యాధికారి జైపాల్ రెడ్డి, వైద్యులు శ్రీనివాస్, సమియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలకు నీరు పోస్తున్న ఉపాధి కూలీలు

గ్రామాల్లో పచ్చదనం నిండాలి : కలెక్టర్

సారంగాపూర్ : గ్రామ పరిసరాలు పచ్చదనంతో నిండాలని కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లె గ్రామంలో గల అటవీ ప్రాంతంలో ఉపాధిహామీ పథకం ద్వారా 4 వేల మొక్కలు నాటారు. మంగళవారం గ్రీన్‌డే సందర్భంగా జిల్లా కలెక్టర్ శరత్ నాటిన మొక్కలను పరిశీలించి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోటి 32 లక్షల మొక్కలే లక్ష్యంగా అటవీ ప్రాంతంలో 32 లక్షల మొక్కలు నాటామన్నారు. అటవీ ప్రాంతంలో మొక్కలు నాటిన ప్రదేశంలో నీటి వసతి లేనట్లయితే మినీ సర్క్యులేషన్ ట్యాంక్‌లకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా అటవీ శాఖ అధికారికి సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించుకునేందుకు ప్రతి మొక్కకు రూ.5 చొప్పున అందిస్తున్నామని, ఒక్కొక్కరు 800 మొక్కలు సంరక్షించుకోవాలని కూలీలతో అన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో రమేష్, ఎఫ్‌ఆర్‌వో సదానందం, ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్దార్ వసంత పాల్గొన్నారు.



అటవీప్రాంతంలో నాటిన మొక్కలను పరిశీలించేందుకు బైక్‌పై వెళ్తున్న కలెక్టర్

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన

స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ఫ్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.

ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్-ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.

ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.


రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.



చుక్కలు కలపండి




దారి కనుక్కోండి




చెప్ప గలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్

1. I would if I could, and if I could-n't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association



ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క **చెప్పగలరా? :** జాబిలి **జంతర్‌మంతర్ :** 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు **జంబ్లింగ్ వర్డ్స్ :** 1.RAIN 2.WIDE 3.DUMB



SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR 10.05,12.55,4.10,7.25,10.40
PVR 10.00,1.05,7.20,11.00
PVR 10.30,1.05,4.10,7.25,10.40
PVR 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
Cinemax AMEERPET 10.00,1.20,7.30,10.40
Cinemax SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00,6.00
MULTIPLEX 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
బ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC కృష్ణ కళామందిర్ - జనగాం | SVC శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మరిపెడ
లక్ష్మీ - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మిశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మినరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా


మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
PRASADS 10.15,11.15,2.00,4.30,5.00,7.45,10.15
PVR ఇన్ఆర్బిట్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.00,4.00,7.25,11.00
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
PVR ఫోరం - కూకట్‌పల్లి 10.25,11.30,1.30,4.35,7.00,7.40,10.45
ఎ/సి -అమీర్‌పేట్ 10.30,1.20,7.10,10.10
శామీర్‌పేట్ ఎ/సి -11.00,2.00,7.40
Cinépolis కూకట్‌పల్లి - 10.45,1.45,4.45,7.45,10.45
Cinépolis మల్కాజ్‌గిరి - 10.45,1.45,4.45,7.50,9.50,10.55
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
Cinépolis అత్తాపూర్ - 11.00,1.20,4.40,7.20,10.45
TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50,4.40,7.30,10.30
కొంపల్లి - 10.40,1.35,4.20,7.40,10.35
దిల్‌సుఖ్‌నగర్ - 10.30,1.30,4.30,7.30,10.40
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.20,7.30,10.20
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,6.00,9.15
INOX బంజారాహిల్స్ - 10.00,1.50,4.25,7.40,10.00
INOX కాచిగూడ - 10.25,1.20,4.20,7.20,10.20
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.30,4.30,7.35,10.40
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SVC దేవి 70 ఎ/సి - జనగాం

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN రాధికా - కాప్రా 10.40,1.40,4.30,7.35,10.30
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.30,6.15,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 11.00,1.45,4.30,7.15,10.15
ASIAN షెహన్ షా - చింతల్ - 11.30,2.15,9.15
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ 10.40,1.40,4.40,7.40,10.40
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40,1.35,4.30,7.35,10.30
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

శుక్రవారం నుండి:
BR హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
శ్రీసాయిపూజా 70 ఎంఎం ఎ/సి - సూరారం
శివరంజని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్
కృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆలియాబాద్
SSV సినీపార్క్ 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు

SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

శుక్రవారం నుండి
వెంకటేశ్వర - ఆమన్‌గల్
బాలాజి - దమ్మాపేట
లక్ష్మి శ్రీనివాస - ఎన్కూర్
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
కమల ఎ/సి - భైంసా
శ్రీలక్ష్మి - డోర్నకల్
అచ్చిరెడ్డి - హోలియ
దుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
శ్రీనివాస - కడ్తాల్

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

దేశవ్యాప్తంగా ఒకే విధానం

రూ.1900 కోట్లతో సహకార సంఘాల కంప్యూటరీకరణ

నాబార్డు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమలోర్‌పావనాథన్


సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు డీఎండీ అమలోర్‌పావనాథన్

కరీంనగర్ టౌన్: దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఒకే విధానాన్ని అమలు చేసి సహకార వ్యవస్థ బలోపేతానికి జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డు) పలు చర్యలు తీసుకుంటుందని నాబార్డు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమలోర్ పావనాథన్ చెప్పారు. మంగళవారం ఆయన కేడీసీసీబీ చైర్మన్, టీస్కా బ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావుతో కలిసి మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి, అందులో అమ లు చేస్తున్న 28 రకాల సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్ లోని కేడీసీసీ బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ జిల్లాలో సహకార బ్యాంక్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సహకార సంఘాల కంప్యూటీకరణ ప్రాజెక్టు అమలు తీరు ఇతర సంఘాలకు ఆదర్శంగా ఉందని అభినందించారు. ఇక్కడ అమలు చేస్తున్న తీరుపై చర్చించి మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్ది ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాతోపాటు దేశవ్యాప్తంగా సహకార సంఘా లను పటిష్టపరిచేందుకు కృషిచేస్తామని చెప్పారు. 1900 కోట్ల రూపాయలతో దేశంలోని 63 సహకార సంఘాల కంప్యూటరీకరణ, వాటిని సహకార బ్యాంకుల కోర్ బ్యాంకింగ్ సిస్టంతో అనుసంధానం చేసే ప్రక్రియను మూడు సంవత్సరాలలో పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా కృషి చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. .సహకార వ్యవస్థకు నాబార్డు అందిస్తున్న తోడ్పాటును వివరించారు. సహకార బ్యాంక్, సహకార సంఘాల పరిధిలోని రైతులకు రూపే కిసాన్ క్రెడిట్ కార్డులు తద్వారా నగదు రహిత లావాదేవీలకు ప్రోత్సాహిస్తున్నామని చెప్పారు. గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటి పైలట్ ప్రాజెక్టును ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ఆరు సంఘాలలో (గట్టుదుద్దెనపల్లి, చొప్పదండి, సుల్తానాబాద్, గంభీరావుపేట, హుస్నాబాద్, రాయకల్)లో చేపట్టినట్లు అది విజయవంతం కావడంతో దానిని తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 904 సంఘాలతో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి దశలో 798 సంఘాలు గుర్తించగా (9 డీసీసీబీల పరిధిలో), అందులో 525 సంఘాలలో కంప్యూటరీకరణ పని మొదలైనట్లు తెలిపారు. రాష్ట్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు కె రవీందర్ రావు మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల కార్యకలాపాల కంప్యూటరీకరణ పనులు చురుకుగా జరుగుతున్నాయన్నారు. గట్టుదుద్దెనపల్లి, చొప్పదండి సంఘాల ద్వారా గ్రామాల్లో, రైతులకు అందుతున్న వివిధ సేవలను ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు, కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డీఎండీ అమలోర్ పావనాథన్‌ను సాదరంగా ఆహ్వానించి సంఘాల కంప్యూటరీకరణ గురించి సమగ్రంగా వివరించారు. డాక్టర్ సీజీఎం నాబార్డు రాధాకిషన్, రాష్ట్ర ప్రాంతీయ కార్యాలయం జీఎం సత్యప్రసాద్, ఏజీఎం డాక్టర్ రవిబాబు, జీఎం సత్యనారాయణరావు, బ్యాంకు ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వుచ్చిడి మోహన్‌రెడ్డి, సహకార సంఘ అధ్యక్షుడు కొండయ్య, చొప్పదండి సహకార సంఘ అధ్యక్షుడు పద్మాకర్‌రెడ్డి, సీఈఓలు, డైరెక్టర్లు, బ్యాంకు అధికారులు శ్రీధర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరొటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: --------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గధాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: **ఎ**
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: **డి**
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: **ఎ**
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: **డి**
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: **బి**
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: **డి**
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: **సి**
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: **ఎ**
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్‌ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్‌ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్‌ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్‌ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్‌ఏ - టిఐఎఫ్‌ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి
దరఖాస్తు ఫీజు: రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాఫికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి	8) ఎ	15) డి	24) బి	33) డి	42) సి
2) ఎ	9) బి	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
3) సి	10) సి	17) బి	26) సి	35) డి	44) బి
4) బి	11) డి	18) సి	27) డి	36) డి	45) సి
5) ఎ	12) బి	19) డి	28) ఎ	37) సి	46) బి
6) డి	13) ఎ	20) బి	29) బి	38) బి	47) సి
7) సి	14) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
		22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

కొండగట్టులో భక్తుల సందడి

● అంజన్నను దర్శించుకున్న వేలాది మంది భక్తులు ● వేములవాడ ఈవో పూజలు


అంజన్న దర్శనానికి బారులుదీరిన భక్తులు

మల్యాల: కొండగట్టు ఆంజనేయ స్వామి క్షేత్రం మంగళవారం భక్తజనంతో కిటకిటలాడింది. శ్రావణ మాసం కావడంతో వేలాదిగా భక్తులు కొండపైకి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.వేకువజాము నుంచే భక్తులు కొండపైకి క్యూ కట్టారు. సాయంత్రం వరకు ఆలయ ఆవరణలో రద్దీ నెలకొంది. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, సునీల్, పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

● అంజన్న సన్నిధిలో రాజన్న ఈవో

వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఈవో దూస రాజేశ్వర్ మంగళవారం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదం అందజేశారు. ఏఈవో బుద్ధి శ్రీనివాస్ ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో సునీల్, జమునశ్రీనివాస్, శ్రీనివాస్ చారి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి క్షేత్రంలో నరసింహ హోమం


హోమంలో పాల్గొన్న భక్తులు

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఆవరణలో ఉన్న యాగశాలలో మంగళవారం నరసింహ హోమం ఘనంగా నిర్వహించారు. యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో లోకక్షేమార్థం, విశ్వశాంతి కోసం నిత్యం నిర్వహించే హోమంలో భాగంగా పూజలు చేశారు. కుజ దోష నివారణ, వివాహ ఆలస్యం, రుణ బాధలు, ఆర్థిక సమస్యలు తొలగిపోవాలని కోరుతూ అనేక మంది భక్తులు హోమంలో పాల్గొన్నారు. భక్తులు గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

● నృసింహుని సన్నిధిలో ఘనాపాఠీల పూజలు

లక్ష్మీ నరసింహస్వామిని వివిధ ప్రాంతాలకు చెందిన ఎనమండ్ర సుబ్రమణ్యం, మాధవ, ఆంజనేయులు ఘనాపాఠీలు మంగళవారం దర్శనం చేసుకున్నారు. అనంతరం దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి వారిని సన్మానించారు.

ఘనంగా రుద్రాభిషేకం


రుద్రాభిషేకం చేస్తున్న మహిళలు

కోరుట్ల: పట్టణంలోని జవహర్ రోడ్డులో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం మహాశివుని రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన ఆంజనేయ స్వామి సామూహిక తమలపాకుల అర్చన, వడల పూజ, అన్నపూజ, రుద్రాభిషేకం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లాడి ప్రవీణ్, ఆలయ అర్చకులు పాలెపు రాము శర్మ, నాయకులు తాటికొండ ఆంజనేయులు, వినోద్, అనిత, సుజాత, రమ పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని... పంటలు పండాలని..


నీటి బిందెలతో ఆలయానికి వెళ్తున్న గ్రామస్థులు

మెట్‌పల్లి: మండలంలోని జగ్గసాగర్‌లో మంగళవారం గ్రామస్థులు కప్పతల్లికి జలాభిషేకం చేశారు. నీటిబిందెలతో మహాశోభయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఆంజనేయస్వామికి జలాభిషేకం చేశారు. సాంప్రదాయం ప్రకారం కప్పలు, చేపలకు పెళ్లి చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ ఇల్లెందుల కాంతమ్మ, నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, గొర్రె సురేశ్, డబ్బ లక్ష్మీరాజం, జేరవి, మల్కయ్య, పందెన భూమయ్య, ముదాం నర్సింలు, పుల్ల జగన్ గౌడ్ పాల్గొన్నారు.


కప్పలు, చేపలకు పెళ్లి చేస్తున్న గ్రామస్థులు

● జనావాసాల్లోకి జింక పిల్ల


గ్రామస్థులు పట్టుకున్న జింక పిల్ల

మెట్‌పల్లి టౌన్: పట్టణంలోని కొత్త బస్టాండు సమీపంలోని కాలనీ శివారు ప్రాంతం నుంచి మంగళవారం జింక పిల్ల జనావాసాల్లోకి వచ్చింది. గమనించిన పలువురు స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సెక్షన్ అధికారి సయ్యద్ సాజిద్, బీట్ అధికారి అఫ్జల్ హుస్సేన్ జింక పిల్లను అటవీ ప్రాంతంలో వదిలివేశారు.

ఎల్లంపల్లి ఉప కాలువ నిర్మించాలి

కరీంనగర్-జగిత్యాల రహదారిపై రైతుల రాస్తారోకో

మల్యాల: ఎల్లంపల్లి ఉప కాలువల నిర్మాణం చేపట్టాలని, ఆ నీటితో చెరువులను నింపాలని మండల రైతులు మంగళవారం కరీంనగర్-జగిత్యాల మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో చేశారు. ఎల్లంపల్లి నీళ్లు నారాయణపూర్ వరకు వస్తున్నాయన్నారు. నారాయణపూర్ చెరువు నుంచి మల్యాల మండలం నుంచి వెళ్లే ఉప కాలువ నిర్మాణం బల్వంతాపూర్ శివారు వరకు పూర్తయిందని, మిగతా కాలువ పనులు చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాలువ పూర్తయితే ఈ ప్రాంతంలో ఐదుకు పైగా చెరువులు పూర్తిగా నింపుకోవచ్చని, తద్వారా భూగర్భ జలాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఉప కాలువను వెంటనే పూర్తి చేయాలని, లేని పక్షంలో మరిన్ని ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల భూమారెడ్డి, పోతరాజు గంగాధర్, గడ్డం సజన్ కుమార్, సంగ లచ్చన్న, బీరయ్య, బట్టు లక్ష్మణ్, రవి, బక్కయ్య, యాగండ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న రైతులు